
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 279 విశాఖపట్నం, 23 ఆగస్టు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## స్వామీజీ ఆశీస్సులు పొందిన కరుణాకరరెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు మంగళవారం రిషికేష్ వెళ్ళి విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసారు. టీటీడీ ఛైర్మన్ బాధ్యతలు చేపట్టిన అనంతరం స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకోవడానికి కరుణాకర్ రెడ్డి రిషికేష్ వెళ్ళారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న పీఠాధిపతులకు శ్రీవారి ప్రసాదాన్ని అందజేసారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి టీటీడీకి పలు సూచనలు చేసారు. ముఖ్యంగా ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో నడకదారిని భక్తులు, వన్యప్రాణులకు రక్షిత జోనుగా అభివృద్ధి చేయాలని అన్నారు. తక్షణ చర్యలతో భక్తులకు భద్రత కల్పించాలని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 700 వేద పారాయణదారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. వసతి గదుల కొరత కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించాలని స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. క్యూలైనులో వేచి ఉన్న భక్తులు అందరికీ సమయానుగుణంగా అన్నప్రసాదాలు (మిగతా 2లో)

## 25న విజయనగరం జిల్లాలో జగన్ పర్యటన

**విజయనగరం:** జిల్లాలోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసే నిమిత్తం ఈనెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఒకవైపు మెంటాడ మండలం చినమేడపల్లిలో శంకుస్థాపన కార్యక్రమానికి అనువుగా మొక్కలను, పొదలను తొలగించి నేలను చదునుచేసే కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ రెండు పొక్లెయినర్లు, చదునుచేసే యంత్రాలను ఉపయోగించి చేపడుతోంది. మరోవైపు జాతీయ రహదారి నుంచి కుంటినవలస మీదుగా చినమేడపల్లి వరకు 4 కిలో మీటర్ల రోడ్డును విస్తరణ చేయడం, పటిష్టపరచడం వంటి పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నాలుగు



కిలోమీటర్ల మార్గంలో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ప్రయాణించడంతో వారిని ప్రజలు చూసేందుకు వీలుగా మార్గమధ్యంలో పలుచోట్ల బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రముఖులు వారికి అభివాదం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రోడ్లు (మిగతా 2లో)

## బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకై దక్షిణాఫ్రికా చేరుకున్న ప్రధాని మోదీ



**జొహన్నెస్‌బర్గ్:** బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా బయల్దేరిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. జొహన్నెస్‌బర్గ్‌కు చేరుకున్నారు. ఇక్కడి విమానాశ్రయంలో ప్రధాని మోదీకి దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ షిపోకోసా మషతిలే స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. బ్రిక్స్ సభ్య దేశాలు భవిష్యత్తులో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి, వ్యవస్థీకృత అభివృద్ధిని సమీక్షించుకోవడానికి జొహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న సమావేశం కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.

ప్రధాని మోదీ ఆగస్టు 22- 24 వరకు (మిగతా 2లో)

## విశాఖలో బెంగాలీ విద్యార్థిని అనుమానాస్పద మృతి

### కలకత్తాలో కేసు నమోదు

విశాఖ నరసింహ నగర్ లోని సాధనా హాస్టల్ లో గత నెల 14 వ తేదీన బెంగాల్ కు చెందిన ఇంటర్ విద్యార్థిని రితీ సాహా అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అయితే అది హత్య గా విద్యార్థిని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీసులు డబ్బులు తీసుకుని ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ తల్లితండ్రులు ఏకంగా బెంగాల్ (మిగతా 2లో)



## శ్రీకాకుళం ఉద్దానంలో యధేచ్ఛగా ఎలుగుబంట్లు



### గజగజలాడిపోతున్న స్థానికులు

**శ్రీకాకుళం:** శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో ఎలుగుబంట్లు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గతంలో జీడి, కొబ్బరి తోటల్లో తిష్ట వేస్తూ వ్యవసాయ పనులకోసం తోటలోకి వెళ్లే రైతులు, రైతు కూలీలపై దాడులు చేసే ఎలుగుబంట్లు ఇటీవల కాలంలో తరచూ గ్రామాల్లోకి చొరబడుతున్నాయి. ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. మందస మండలం మల్లెనవారి పేట గ్రామంలోకి మూడు ఎలుగుబంట్లు చొరబడి హల్ చల్ చేసాయి. గ్రామ వీధుల్లో రాత్రంతా యదేచ్ఛగా సంచరిస్తూ గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చేసాయి ఎలుగు బంట్లు. ఒక తల్లి ఎలుగుబంటి, రెండు పిల్ల ఎలుగుబంట్లు గ్రామంలోకి రావటంతో రాత్రంతా ఇళ్ళ నుండి బయటకు రాడానికి గ్రామస్తులు వణికిపోయారు. చివరకు ఆరుబయట కాల కృత్యాలు తీర్చుకోడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది.

**ఆహారం కోసమే తరచూ గ్రామాల్లోకి చొరబడుతోన్న ఎలుగుబంట్లు**

ఉద్దాన ప్రాంతంలోని రట్టి కొండలు, నల్ల బొడ్లూరు మెట్ట ప్రాంతం గతంలో ఎలుగుబంట్లుకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేవి. ఈ ప్రాంతంలో ఉంటూ కొండజాతి ఫలాలు, సమీప జీడి,కొబ్బరి తోటలలో ఆహారం సేకరిస్తూ జీవనం కొనసాగించేవి ఎలుగు బంట్లు. కానీ తరువాత కాలంలో రట్టి కొండలు, నల్ల బొడ్లూరు మెట్టను గ్రావెల్ కోసమని, ఇళ్ళ (మిగతా 2లో)

## నేడు జాబిల్లిపై దిగనున్న చంద్రయాన్-3


భారత్ మొత్తం ఊపిరి బిగపట్టి చంద్రయాన్-3 ల్యాండింగ్ కోసం నిమిషాలు లెక్కపెడుతోంది. ఈ మిషన్‌లో చివరి 17 నిమిషాల్లో భారత్ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. మన విక్రమ్ ల్యాండర్ ఈ దశను దాటి సురక్షితంగా జాబిల్లిని ముద్దాడితే.. సరికొత్త చరిత్రను రచించినట్లవుతుంది. ఒక రకంగా చూస్తే రష్యాకు కూడా దక్కని ఖ్యాతి భారత్‌కు లభిస్తుంది. ఎందుకంటే రష్యా పేరిట ఉన్న విజయాలు మొత్తం సోవియట్ కాలంలో వచ్చినవే. రష్యాగా ఏర్పడిన తర్వాత రాస్‌కాస్మోస్ చేసిన ఏకైక ప్రయోగం విఫలమైంది.

అసలు చంద్రుడి వద్దకు వెళ్లే ప్రాజెక్టులు అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఇప్పటి వరకు 12 దేశాలు 141 సార్లు యత్నిస్తే.. కేవలం 69 సార్లు మాత్రమే విజయం సాధించాయి. టెక్ దిగ్గజ దేశమైన అమెరికానే 15 వైఫల్యాలను మూటగట్టుకొందంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు. ఇక ఇస్రో (ISRO) చేపట్టిన మూడింటిలో.. ఒక విజయం, మరో వైఫల్యం అందుకొంది. మూడోది మార్గం మధ్యలో ఉంది.

భారత్ సాంకేతికత శక్తి మాట్లాడుతుంది..!

చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ ఒక రకంగా భారత్ సాంకేతికత పురోగతిని తెలియజేస్తుంది. ఇప్పటికే అంతరిక్ష రంగంలో ఆస్ట్రేలియా, జపాన్, ఇజ్రాయెల్ వంటి అభివృద్ధి చెందిన దేశాలకు కూడా సాధ్యంకాని ఘనతను సాధించినట్లవుతుంది. ఎందుకంటే అత్యంత సుదూరంలోని అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్లు ఏర్పాటు చేసుకోవడం, దానిలో సిస్టమ్స్ అన్నీ సక్రమంగా పనిచేసేట్లు చూడటం పెనుసవాలు. భారత్ చంద్రయాన్-1 లక్ష్యం పూర్తిగా విజయంతమైంది. ఇది హార్డ్ ల్యాండింగ్ మిషన్. అప్పుడు జాబిల్లిపై నీటిజాడను గుర్తించారు కూడా. ఈ మిషన్ విజయవంతమవడంతో భారత్‌కు నేషనల్ స్పేస్ సొసైటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ నుంచి అవార్డులు కూడా లభించాయి.

**జపాన్, ఇజ్రాయెల్‌కే సాధ్యం కాలేదు..** సాఫ్ట్ ల్యాండింగ్ అంటే ముందుగానే నిర్ణయించిన స్థలంలో ప్లాన్ ప్రకారం దిగడం.. భారత్ ఇది సాధిస్తే ఇతర దేశాలకు సంబంధించిన ప్రాజెక్టులు కూడా లభిస్తాయి. 2019లో చంద్రయాన్-2 ద్వారా సాఫ్ట్ ల్యాండింగ్ కోసం యత్నించాం. కానీ, 2.1



కిలోమీటర్ల ఎత్తులో ఐదు ఇంజిన్లు సమన్వయం చేసుకోవడంలో సమస్యలు రావడంతో హార్డ్ ల్యాండ్ అయింది. ఆ తర్వాత చంద్రయాన్-2 కూలిన విషయాన్ని నాసా ధ్రువీకరించింది. అదే ఏడాది భారత్ కంటే సాంకేతికతలో ఎంతో ముందున్న ఇజ్రాయెల్ బెర్షిట్ ల్యాండర్‌ను చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయించేందుకు యత్నించింది. కానీ, ఇది కూడా బ్రేకింగ్ దశలో విఫలమై కూలిపోయింది. ఇక ఏప్రిల్ 2023లో జపాన్‌కు చెందిన ప్రైవేటు స్పేస్ సంస్థ 'ఐస్పేస్' సాఫ్ట్ ల్యాండింగ్‌కు యత్నించింది. ఇందు కోసం 'హక్టో-ఆర్' ల్యాండర్‌ను పంపింది. దీంతోపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు (మిగతా 2లో)

## తెలంగాణాకు మళ్లీ భారీ వర్ష సూచన



తెలంగాణకు వాతావరణ శాఖ మళ్లీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. రానున్న మూడు రోజులు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఈ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం రాత్రి వరకూ బలమైన గాలులు వీసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం తెలంగాణలోని ములుగు, మెదక్, నిజామాబాద్, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

ఇక హైదరాబాద్, జనగాం, మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ, రంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాలకు వర్షసూచన. మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ పది జిల్లాలకు అధికారులు ఎల్లో, గ్రీన్ అలర్ట్‌ను జారీ చేశారు. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో ఇప్పటికే వర్షం ప్రారంభమైంది. ఉదయం నుంచి పలు చోట్ల తేలికపాటి వర్షం కురుస్తోంది. బుధవారం, గురువారం కూడా హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, ఖైరతాబాద్, నాంపల్లి, లక్డికపూల్, మెహిదీపట్నం, పంజాగుట్ట, సోమాజిగూడ, అమీర్‌పేట్, హిమాయత్‌నగర్‌లో తేలికపాటి వర్షం కురిసింది.

**ఏపీకి కూడా వర్ష సూచన..**

ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏపీలోని దక్షిణ కోస్తా, ఉత్తరకోస్తాలోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. కోస్తాలో గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. జాలర్లు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని సూచించారు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల, పార్వతీపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ మేరకు ఈ జిల్లాలకు ఎల్లో అల్టర్ జారీ చేశారు.

## ఏపీలో ఆదాయ పన్ను చెల్లించేవారి సంఖ్య 18 లక్షలు




ఏపీలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల ఆదాయం భారీగా పెరుగుతోందని ఎస్బీఐ రిసెర్చ్ నివేదిక వెల్లడించింది. దీంతో పాటు సర్కార్ పన్ను చెల్లించే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గత మూడేళ్లలో ఏపీలో ఆదాయపు పన్ను చెల్లించే వారి సంఖ్య 18 లక్షల పెరిగిందని తెలుస్తోంది. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెరుగుదల లేదని నివేదికలో పేర్కొంది. 2015-20 మధ్య దేశవ్యాప్తంగా పన్ను చెల్లించే వారి సంఖ్య 3.81 కోట్లుగా ఉంది. ఈ సంఖ్య 2020-2023 మధ్య కోటి మాత్రమేనని తెలుస్తోంది.

అయితే ఏపీలో మాత్రం గత ఐదు సంవత్సరాల్లో 5 లక్షల మంది ఆదాయపు పన్ను చెల్లించేవారు పెరిగినట్లు నివేదికలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో గత ఎనిమిది ఏళ్లలో 23 లక్షల మంది పన్ను చెల్లించేవారు పెరిగారని నివేదిక చెబుతోంది. ముఖ్యంగా గత 3 సంవత్సరాల్లో ప్రజల ఆదాయం భారీగా పెరిగిందట. తక్కువ ఆదాయం ఉన్నవారు మధ్య తరగతిలోకి, మధ్యతరగతిలో ఉన్నవారు ఎగువ మధ్యతరగతి ఆదాయంలో వెళ్తున్నారని పేర్కొంది. 2023లో ఆదాయపు పున్న దాఖలు చేసిన రాష్ట్రల్లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగల్, మధ్యప్రదేశ్, తమిళనాడు, హర్యానా, కర్ణాటక అగ్రభాగాన నిచిచాయి.

2014లో మధ్యతరగతి అవరేజ్ ఆదాయం రూ.4.4 లక్షలు ఉండగా.. ఇది 2023 నాటికి రూ.13 లక్షలకు పెరిగినట్లు నివేదిక పేర్కొంది. 2047 నాటికి సగటు ఆదాయం రూ.49.7 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. గత 10 సంవత్సరాల్లో రూ.5 లక్షల ఆదాయం కేటగిరీ నుంచి 10 లక్షల రూపాయల ఆదాయ కేటరిగిరిలో పన్ను చెల్లించే వారు 8.1 శాతం పెరిగారట. 10 లక్షల రూపాయల ఆదాయ కేటగిరి నుంచి రూ.20 లక్షల ఆదాయ కేటగిరికి వెళ్లిన వారు 3.8 శాతంగా ఉన్నారు. కోటికి పైగా ఆదాయ కేటగిరిలో 0.02 శాతం పెరిగారని నివేదిక పేర్కొంది.

ఆదాయపు పున్న చెల్లించేవారి ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్నట్లు వెల్లడించింది. ఇటు దేశ జనాభ 2047 నాటికి 161 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. ప్రస్తుతం జనాభాలో ప్రస్తుతం ఉద్యోగులు 37.9 శాతం ఉండగా 2047 నాటికి 45 శాతానికి పెరుగుతారని నివేదిక పేర్కొంది.

# కార్చిచ్చుకు ఊరంతా బూడిదైనా.. చెక్కుచెదరని ఓ ఇల్లు

అమెరికాలోని హవాయి దీవిలో ఏర్పడిన భీకర కార్చిచ్చు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. 100ఏళ్లలోనే అత్యంత తీవ్రమైన ప్రకృతి విపత్తు ధాటికి లహైనా రిసార్టు నగరం బూడిద దిబ్బగా మారింది. వేగంగా వ్యాపించిన మంటల ధాటికి దాదాపు అన్ని ఇళ్లు మాడి మసవ్వగా.. వంద మందికి పైనే ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఓ భవనానికి మాత్రం రవ్వంత నష్టం కూడా జరగలేదు. ఊరంతా కార్చిచ్చుకు బూడిదైతే.. ఆ భవనం మాత్రం చెక్కుచెదరలేదు.

లహైనా నగరంలో ఫ్రంట్ స్ట్రీట్‌లో కుప్పకూలిన భవన శిథిలాల మధ్య చెక్కుచెదరకుండా ఉన్న ఓ రెడ్ రూఫ్ భవంతి ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలు చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. కొందరైతే ఫొటోషాప్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, దీనిపై ఆ భవన యజమాని ట్రిప్ మిలికిన్ స్పందిస్తూ.. అది నిజమైన ఫొటోనే అని చెప్పారు. అదే సమయంలో కార్చిచ్చు నుంచి తమ భవనం సురక్షితంగా ఉండటానికి కారణాలను కూడా వివరించారు.

పసిఫిక్‌లో టెన్షన్.. మరో 48 గంటల్లో సముద్రంలోకి అణు జలాలు..!



"కార్చిచ్చు సంభవించినప్పుడు నేను, నా భార్య మసాచుసెట్స్‌కు విహారయాత్రకు వెళ్లాం. ప్రమాదం వార్త తెలియగానే మా ఇల్లు కూడా పూర్తిగా కాలిపోయి ఉంటుందని భావించాం. కానీ మరుసటి రోజు ఏరియల్ ఫుటేజ్‌లను చూస్తే మా ఇంటికి ఏం కాలేదని తెలిసి మేం కూడా ఆశ్చర్యపోయాం. దీనికి స్పష్టమైన కారణం తెలియనప్పటికీ.. పైకప్పు వల్లే భవనానికి ఏం కాలేదని భావిస్తున్నాం" అని మిలికన్ తెలిపారు.

100 ఏళ్ల పురాతనమైన ఈ భవంతిని మిలికన్ దంపతులు రెండేళ్ల క్రితమే కొనుగోలు చేశారట. "పాతకాలం ఇల్లే అయినా ఎలాంటి మరమ్మతుల అవసరం లేకపోయింది. దీంతో మేం దానికి కొన్ని హంగులు జోడించాలనుకున్నాం. అలా ఆస్ఫాల్ట్ రూఫ్‌ను తొలగించి దాని స్థానం భారీ బరువుండే మెటల్‌తో పైకప్పును ఏర్పాటు చేయించాం. ఇంటి చుట్టూ పచ్చికను తొలగించి బండతో ఫ్లోరింగ్ వేయిచాం. అందరి మాదిరిగానే మాది కూడా చెక్కతో నిర్మించిన ఇల్లే. అయితే, ప్రమాద సమయంలో మా చుట్టుపక్కల చాలా ఇళ్లు.. నిప్పు కణికలు పైకప్పుపై పడటంతో వేగంగా అంటుకుని కాలిపోయాయి. మా ఇంటిపై మెటల్ రూఫ్ ఉండటంతో నష్టం తప్పింది" అని మిలికన్ దంపతులు వివరించారు.

లహైనాలో కార్చిచ్చు బీభత్సానికి ఇప్పటివరకు 114 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కొంతమంది శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

పంచాంగం

బుధవారం 23-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : శు. సప్తమి రా. 09.58
నక్షత్రం : విశాఖ తె. 05.16
వర్జ్యం : ఉ. 10.52 ల 12.30

# బాలికపై గంజాయి బ్యాచ్ గ్యాంగ్‌రేప్



ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. మహిళలు, బాలికలపై అత్యాచారయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. నిర్భయ, పోక్సో లాంటి కఠిన చట్టాలను తీసుకువచ్చినా నిందితులు.. ఎలాంటి భయం బెదురు లేకుండా దారుణ ఘటనలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ మధ్యకాలంలో బాలికలపై అత్యాచార యత్నాలు పెరిగాయంటూ రిపోర్టులు చెబుతున్నాయి. మతిస్థిమితం లేని బాలికపై అత్యాచార ఘటన మరవకముందే మరొక ఘటన హైదరాబాద్ పరిధిలోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఈ వరుస ఘటనలతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 16 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు ..హైదరాబాద్ లాల్ బజార్ కు చెందిన బాలిక తల్లిదండ్రులు గతంలో చనిపోవడంతో 15 రోజుల నుంచి ఆమె సోదరుడితో కలిసి మీర్పేట్ లోని ఓ కాలనీకి వచ్చి సమీప బంధువైన అక్క దగ్గర ఆశ్రయం పొందుతున్నారు. అయితే, బాలిక దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తుంది. తమ్ముడు ఫ్లెక్సీలు కట్టే పని చేస్తున్నాడు. బాలిక తన సోదరుడు మరో ముగ్గురు చిన్నారులతో కలిసి ఇంట్లో ఉన్న సమయంలో.. ఎనిమిది మంది నిందితులు ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడ్డారు. అప్పటికే గంజాయి మత్తులో ఉన్న ఆ బృందంలోని నలుగురు బాలిక మెడపై కత్తి పెట్టారు. అనంతరం భవనంలోని మూడో అంతస్తులోకి తీసుకెళ్లగా.. మిగిలిన వారు ఆమె తమ్ముడితో పాటు అక్కడే ఉన్న చిన్నారిని బెదిరించారు. నిందితుల్లో ముగ్గురు బాలికను కత్తితో బెదిరిస్తూ ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు.

బాలిక గట్టిగా కేకలు వేయడంతో పరారైనట్లు బాలిక బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న బాధితురాలి సోదరి మీర్‌పేట పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం బాలికను వైద్య పరీక్షల నిమిత్తం సఖి కేంద్రానికి తరలించారు. అయితే ఈ కేసులో బాలిక నివాసం ఉండే భవనంలో.. కింది అంతస్తులో ఉండే టైసన్, మంగళహాట్‌కు చెందిన రౌడీ షీటర్ నిందితులో ఉన్నట్లు బాధితురాలు సోదరుడు చెబుతున్నాడు. మరో ఇద్దరు నిందితులు తమ నివాసానికి సమీపంలో ఉంటారని పోలీసులకు వివరించాడు. అయితే ఈ కేసులో నలుగురిని పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. మిగతా వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## ఏయూతో కెనడా సంస్థ ఎంఓయూ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కెనడాకు చెందిన ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఈఓ డాక్టర్ వినయ్ సింఘలు సంతకాలు చేసారు. కార్యక్రమంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా డిజిటల్ థెరపీ సెంటర్ ఏర్పాటు, పరిశోధకులకు ఉచిత శిక్షణ అందించడం, రూ 10 లక్షలు విలువై థెరపీ లైసెన్స్‌ను ఏయూకు అందించనుంది. రెండు సంస్థలు సంయుక్తంగా విద్య, బోధన, పరిశోధన సంబంధ అంశాలలో కలసి పనిచేయాలని నిర్ణయించారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

## (మొదటి పేజీ తరువాయిలు)

### స్వామీజీ ఆశీస్సులు పొందిన కరుణాకరరెడ్డి

అందేలా చూడాలని తెలిపారు. శ్రీవారికి సమర్పించే కైంకర్యాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ధర్మ ప్రచార పరిషత్ ద్వారా విస్తృతంగా ధార్మిక ప్రచారం సాగించాలని, యువతలో ధార్మిక భావాలు పెంపొందించేలా నూతన కార్యక్రమాలను రూపొందించాలని స్వరూపానందేంద్ర స్వామి సూచించారు. ముఖ్యంగా గిరిజన, దళిత ప్రాంతాల్లో భజన బృందాలకు సామగ్రి అందించాలని, అలాగే భజన, కోలాటం బృందాలకు ఉచిత శిక్షణ ఇచ్చేలా టీటీడీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వరూపానందేంద్ర సూచనలపై టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

### 25న విజయనగరం జిల్లాలో జగన్ పర్యటన

భవనాల శాఖ ఇ.ఇ. వెంకటరమణను ఆదేశించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ నుంచి కుంటినవలస వరకు రోడ్డు మార్గంలో చేరుకోనున్నందున ఈ మార్గంలో చేయాల్సిన భద్రత ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ లు పోలీసు, ఆర్ అండ్ బి అధికారులకు పలు సూచనలు చేశారు.

సి.ఎం.సభకు విజయనగరం జిల్లాలోని దత్తిరాజేరు, మెంటాడ, గజపతినగరం, బాడంగి, రామభద్రపురం మండలాల నుంచి, పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, పాచిపెంట మండలాల నుంచి ప్రజానీకం హాజరయ్యేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరం జిల్లాలోని మండలాల నుంచి ప్రజలను తరలించేందుకు 200 ఆర్టీసీ బస్సులతో పాటు మరో 150 ప్రైవేటు వాహనాలను సమకూరుస్తున్నారు. మన్యం జిల్లాలోని రెండు మండలాల నుంచి ప్రజలకోసం 100 బస్సులను ఏర్పాటు చేయనున్నారు.

**వాహనాలకు నాలుగు పార్కింగ్ ప్రదేశాలు**

మరడాంలో జరిగే బహిరంగసభకు హాజరయ్యే ప్రజానీకం, ప్రముఖుల కోసం పలు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లను పోలీసు యంత్రాంగం చేస్తోంది. మరడాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బస్సులు పార్కింగ్ కోసం, గ్రామ సచివాలయం రోడ్డులో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించారు. గజపతినగరం, దత్తిరాజేరు ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు, కార్ల పార్కింగ్ కోసం వేదిక సమీపంలోని తాడెన్నదొరవలస రోడ్డులో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. సి.ఎం. సభకు హాజరయ్యే ప్రముఖుల వాహనాల పార్కింగ్ కోసం హెలిపాడ్ వద్ద స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలు ఆయా పార్కింగ్ ప్రదేశాల నుంచి ఎలాంటి ప్రయాసలు లేకుండా వేదిక వద్దకు చేరేందుకు వీలుగా పార్కింగ్ స్థలాలన్నింటినీ జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేశారు.

**సి.ఎం పర్యటనను విజయవంతం చేయండి : ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర**

ఈ ప్రాంతంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటవుతున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర కోరారు. సి.ఎం. కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలసి 25వ తేదీన సి.ఎం. పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మరడాంలో సభావేదిక వద్ద సమీక్షించారు. గిరిజనులకు ఉన్నత విద్యావకాశాలను కల్పించే ఈ విద్యాసంస్థ శంకుస్థాపన కార్యక్రమంలో తన సాలూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. పలువురు గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లాలో సి.ఎం. పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు మరడాం చేరుకున్న సి.ఎం. కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం ఉప ముఖ్యమంత్రి పి.రాజన్నదొర, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, ఎస్.వి.చినప్పల నాయుడులతో కలసి సి.ఎం. సభావేదిక ఏర్పాట్లను, హెలిపాడ్, శంకుస్థాపన శిలాఫలకం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సి.ఎం. కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఎస్.పి.లు ఆయనకు వివరించారు. సభకు జన సమీకరణ, హాజరయ్యే ప్రజానీకానికి అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సమన్వయ కర్త రఘురాం సూచించారు.

**గిరిజన వర్శిటీకి మౌళిక వసతులు : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

జిల్లాలో ఏర్పాటవుతున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి అవసరమైన విద్యుత్, నీటిసరఫరా, రోడ్లు వంటి మౌళిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. ఇందుకు సంబంధించి పరిపాలనపరమైన అనుమతులు జారీచేశామన్నారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం ఏర్పాటుకోసం 560 ఎకరాలను సేకరించి అందజేశామన్నారు. మరడాంలో సభావేదిక వద్ద జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సి.ఎం. సభకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. యూనివర్శిటీ ఏర్పాటుకోసం 60 నుంచి 70 ఎకరాలు జిరాయితీ భూమిని సేకరించామన్నారు. దీనికి సంబంధించి పరిహారం అందజేశామన్నారు. మరో రూ.1.37 కోట్లు మాత్రమే పరిహారం చెల్లించాల్సి వుందని వారికి కూడా త్వరలో చెల్లిస్తామన్నారు. డి-పట్టా భూములు కలిగి వున్న వారికి, అనధికారికంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి అనుభవిస్తున్న వారికి కూడా నిబంధనల మేరకు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే గెడ్డ, వాగు వంటి ప్రదేశాల్లో ఆక్రమణలు చేసిన వారికి నిబంధనల మేరకు పరిహారం పొందే అర్హత లేదని అందువల్ల వారికి మాత్రమే చెల్లించలేకపోయామన్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటవుతున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు పెరుగుతాయన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులంతా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నట్టు చెప్పారు.

### బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకై దక్షిణాఫ్రికా చేరుకున్న ప్రధాని మోదీ

15వ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొంటారు. అనంతరం గ్రీస్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 తర్వాత బ్రిక్స్ దేశాధినేతలు వ్యక్తిగతంగా హాజరవుతున్న తొలి సమావేశం కావడంతో దీనికి ప్రాధాన్యం పెరిగింది. ఈ సమావేశాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గైర్హాజరవుతున్నారు. పుతిన్ బదులు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ సదస్సులో పాల్గొంటారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య సమావేశం జరగనుందా.. లేదా..? అనే విషయంలో ఉత్కంఠ నెలకొంది.

### విశాఖలో బెంగాలీ విద్యార్థిని అనుమానాస్పద మృతి

సీఎం కు ఫిర్యాదు చేశారు..దీంతో బెంగాల్ లోని నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించిన బెంగాల్ ముఖ్యమంత్రి విచారణ కోసం ఒక టీమ్ ను విశాఖ పంపిస్తున్నారు. అయితే దీనిపై పూర్తి వివరాలు ఇవ్వాల్సిన సంబంధిత విశాఖ నాల్గవ పట్టణ పోలీసులు అక్కడకు వెళ్లిన మీడియా ను నియంత్రించే ప్రయత్నం చేస్తుండడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

**వైద్య విద్య కోసం వచ్చి విగత జీవిగా..**

బెంగాల్‌కు చెందిన రితీ సాహా ఆకాష్ బైజూస్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆకాష్ బైజూస్ కు అనుసంధానంగా ఉన్న సాధనా హాస్టల్ లో రితీ సాహా ఉంటోంది. బైజూస్ యాజమాన్యం ఆ హాస్టల్ ను ఔట్ సోర్సింగ్ చేసి నిర్వహిస్తోంది. గత నెల 14న హాస్టల్ 4 వ అంతస్తు పై నుంచి దూకి చనిపోయిందని తల్లితండ్రులకు హాస్టల్ యాజమాన్యం తెలిపింది. హుటాహుటిన బెంగాల్ నుంచి వచ్చిన తల్లి తండ్రులకు హాస్టల్ సిబ్బంది, పోలీసులు చెప్తున్న దానిపై అనేక అనుమానాలు వచ్చాయి. నాలుగో అంతస్తు పైకి వెళ్ళే సమయంలో ఒక డ్రెస్ లో ఉన్నట్టు హాస్టల్ సీ సీ ఫుటేజ్ లో కనిపించింది. కానీ, కింద పడి ఉన్న మృత దేహం పై మరో కలర్ డ్రెస్ ఉన్నట్టు ఆ భవనానికి ఎదురుగా ఉన్న బిల్డింగ్ సీ సీ ఫొటేజ్ లో ఉన్నట్టు మృతు రాలి తల్లి తండ్రులు చెప్తున్నారు. ఆ విషయాన్ని పోలీసులకు చెబితే పట్టించుకోవడం లేదనీ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ ల పై నమ్మకం లేదంటూ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కి ఫిర్యాదు చేశారు తల్లితండ్రులు. కలకత్తా లో ఈ హత్య కేసుపై మమతా బెనర్జీ మాట్లాడారు. బెంగాల్ మంత్రి అనూప్ ను ఏకంగా రితీ సాహా ఇంటికి పంపించారు.

**విశాఖ లో జరిగిన వ్యవహారం పై కోల్ కత్తా లో కేసు నమోదు.. పోలీసులపై అనుమానాలు..**

కోల్ కత్తా నేతాజీ నగర్ పీ ఎస్ లో రితీ సాహా అనుమానస్పద మృతిపై కేసు నమోదు కావడం పై విశాఖ పోలీస్ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. స్థానిక పోలీస్ అధికారుల వ్యవహార శైలి పై మృతురాలి తల్లితండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. మేము అక్కడ ఉన్నప్పుడు ఒక నల్లటి కార్ లో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్‌లలో డబ్బులు పంపారని, వాళ్ళు పోలీస్ అధికారులకు చెందిన మనుషులు అని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ఒక రాష్ట్రంలో జరిగిన ఘటనలపై వేరే రాష్ట్రంలో కేసులు నమోదు కావడం అరుదు..అలాంటిది కలకత్తా లో కేసు నమోదు కావడం, ఇక్కడ స్థానిక పోలీసుల పై ఆరోపణలు రావడం లాంటి పరిణామాల పై విస్తృత చర్చే సాగుతోంది. ఈ వ్యవహారంలో పోలీస్ ఉన్నతాధికారుల పాత్రపైనా ఆరోపణలు రావడం గమనార్హం.

**విచారణ సాగుతోంది: డీసీపీ విద్యాసాగర్**

రితీ సాహా మృతి పై అనుమానస్పద మృతిగా సెక్షన్ 174 ఐపీసీ కింద కేసు నమోదు చేశాం. ఫోరెన్సిక్ నివేదిక అందాల్సి ఉంది. ఆ నివేదిక ను బట్టి తదుపరి విచారణ ఉంటుందన్నారు విశాఖ డీసీపీ విద్యాసాగర్ నాయుడు.

### శ్రీకాకుళం ఉద్దానంలో యధేచ్ఛగా ఎలుగుబంట్లు

నిర్మాణాల కోసమని యధేచ్ఛగా మైనింగ్ చేయటంతో రట్టి కొండ, మెట్ట ప్రాంత స్వరూపమే పూర్తిగా మారిపోయింది. దానికి తోడు గతంలో వచ్చిన తిత్లీ తుఫాన్ దెబ్బకు సమీప ప్రాంతంలోని తోటలలో చెట్లు విరిగిపోయి వీటి ఆవాసం దెబ్బతింది. దీంతో ఎలుగు బంట్లు అహారం కోసం జనావాసాల బాట పడుతున్నాయి.

వీధుల్లో గ్రామస్తులు తిని పడేసే ఆహార వ్యర్థాలే కాకుండా అప్పుడప్పుడు రాత్రిపూట అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలోని మిడ్ డే మిల్స్ కిచెన్ రూమ్ లలోకి సైతం కిటికీ ఊచలు విరిచి ఎలుగుబంట్లు చొరబడి ఆహార దినుసులను తినేస్తున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. అప్పుడప్పుడు మనుషులపై దాడులకు దిగుతుండటంతో పాటు తమ ఉపాధి పైన తీవ్ర ప్రభావం చూపుతున్న ఎలుగు బంట్ల సంచారం నుండి రక్షణ కల్పించాలని అటవీశాఖ అధికారులను ఉద్దానం ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### నేడు జాబిల్లిపై దిగనున్న చంద్రయాన్-3

చెందిన 'రషీద్' అనే రోవర్‌ను తీసుకెళ్లింది. కానీ, ఈ మిషన్‌లో చివరి నిమిషంలో చేసిన మార్పుల కారణంగా జాబిల్లికి ఐదు కిలోమీటర్ల ఎత్తులోనే దీనిలో ఇంధనం ఖాళీ అయ్యింది. తాజాగా సోవియట్ నుంచి వారసత్వంగా అందిన అంతరిక్ష టెక్నాలజీతో రష్యా లూనా-25ను ప్రయోగించింది. ఇది కూడా చివరిదశలో అదుపు తప్పి కూలిపోయింది. వాస్తవానికి చంద్రయాన్-3 సురక్షితంగా నియంత్రిత విధానంలో ఉపరితలంపై దిగితే.. సోవియట్, అమెరికా, చైనా తర్వాత ఈ టెక్నాలజీని నిరూపించుకొన్న నాలుగో దేశమవుతుంది.

**అంతరిక్ష రంగంలో సొమ్ము చూస్తే కళ్లు తిరగాల్సిందే..!**

భారత్‌కు చెందిన ఇస్రో ఇతర గ్రహం మీదకు చేసిన యాత్రలు మొత్తం హాలీవుడ్ సినిమా 'ఇంటర్‌స్టెల్లర్' కంటే తక్కువ బడ్జెట్‌తో చేపట్టినవే. ఇంటర్‌స్టెల్లర్‌కు సుమారు 13 వందల కోట్ల రూపాయలు ఖర్చు కాగా.. చంద్రయాన్-2కు రూ.978 కోట్లు, మంగళ్‌యాన్‌కు రూ.450 కోట్లు, ఇక చంద్రయాన్-3 కు రూ.615 కోట్లు ఖర్చయ్యాయి. ఇంత చౌకగా ఏ దేశమూ ఇతర గ్రహ యాత్రలు చేపట్టలేదు. అంతరిక్ష రంగంలో డబ్బు వదిలించుకోవడమే గానీ.. పెట్టుబడులొస్తాయా.. అనే వారికి డెలాయిట్ రిపోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా 2013 నుంచి 1,791 అంతరిక్ష టెక్నాలజీ కంపెనీల్లో రూ.22 లక్షల కోట్ల (272 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు వచ్చాయి. ఇక స్పేస్ ఫౌండేషన్ లెక్కల ప్రకారం 2023 ద్వితీయార్థం నాటికి స్పేస్ ఎకానమీ విలువ రూ.45 లక్షల కోట్లు (546 బిలియన్ డాలర్లు)గా పేర్కొంది. గత పదేళ్లలో ఈ రంగం విలువలో 91 శాతం వృద్ధి నమోదైంది. అతి తక్కువ ఖర్చుతో భారత్ చేపట్టే ప్రయోగాలు ఇందులో 10 శాతం వాటా దక్కించుకొన్నా.. దేశ అంతరిక్ష రంగం దశదిశా మారిపోతోంది.

**లాంచింగ్ నుంచి ల్యాండింగ్ వరకు.. 60 సెకన్లలో చంద్రయాన్-3 ప్రయాణం**

మన దేశం 1999 నుంచి ఇప్పటి వరకు 34 దేశాలకు చెందిన దాదాపు 381 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది. దీని ద్వారా 279 మిలియన్ డాలర్లను ఆర్జించింది. భారత అంతరిక్ష రంగ విలువ 2025 నాటికి 13 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ప్రస్తుతం 2023-24 బడ్జెట్‌లో భారత ప్రభుత్వం అంతరిక్ష రంగానికి రూ. 12,543 కోట్లు కేటాయించింది. భారత్‌లో ఈ రంగం విలువ 8 బిలియన్ డాలర్లు.. ఇది ప్రపంచ స్పేస్ ఎకానమీలో 2శాతం మాత్రమే. కానీ, అంతర్జాతీయ కన్సల్టెన్సీ ఆర్థర్ డి లిటిల్ ప్రకారం భారత్‌లో ఈ రంగం 2040 నాటికి 100 బిలియన్ డాలర్లను చేరుకొంటుందని అంచనా. ప్రస్తుతం భారత్‌లో స్కైరూట్, శాట్‌ష్యూర్, ధ్రువ్ స్పేస్, బెల్లాట్రిక్స్ వంటి 140 స్టార్టప్‌లు రిజిస్టరై పనిచేస్తున్నాయి. ఇవి శాటిలైట్ ఆధారిత ఫోన్ సిగ్నల్స్, బ్రాడ్‌బ్యాండ్, ఓటీటీ, 5జీ, సోలార్ ప్యానల్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్నాయి. అంతరిక్ష రంగంలో భారత్ తయారు చేసే హార్డ్‌వేర్‌కు కూడా గిరాకీ పెరుగుతుంది. ఫలితంగా వాటి తయారీ పరిశ్రమల్లోకి పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

# విశాఖ సమాచారమ్

బుధవారం 23-08-2023

## భారతీయుల దృష్టిలో ప్రతిదీ భగవత్ స్వరూపమే!

తెల్లగా మెరిసిపోయే రెండు సమాంతర గోడలున్నాయి. వాటి మధ్య ఒంటరిగా ఒక మనిషి ప్రయాణిస్తున్నాడు. పరిశుభ్రంగా, చక్కగా ఉన్నాయే అని పది అడుగులు వేశాడు. కనుచూపు మేరలో మరో నరుడు కనబడలేదు. వడివడిగా మరో వంద అడుగులు వేశాడు. నరుడేకాదు పురుగు కూడా లేదు. అటూ ఇటూ చూస్తే ఒకే రంగు. తల తిరిగినట్లయింది. ముందుకు పరుగెత్తాడు. తెలుపు... తెలుపు... ఒకే రంగు! భయం వేసింది. కాసేపటికి పిచ్చిగా కేకలు వేస్తూ పడిపోయాడు. అతడిలో ఒంటరితనమూ, నిస్సహాయతా... అన్నింటికంటే మించి వైవిధ్య రహితమైన దృశ్యమూ విపరీత పరిణామానికి దారితీశాయి. భగవంతుడు ఈ లోకంలో అన్నింటికీ తగు స్థానాన్ని కల్పించాడు. అవేవీ ఒకే జాతివి కావు. గడ్డిపోచ నుంచి మహావృక్షం వరకు, ఏక కణ జీవి నుండి ఏనుగు వరకు... ఎన్ని రకాలో! చిన్నపుట్టలు గుట్టల నుంచి మహాపర్వతాల వరకు ఎన్నెన్నో పరిమాణాలు. ఆకుపచ్చని చెట్టుకు ఎఱ్ఱటి పూలు! ఆ చెట్టుపై రంగు రంగుల రెక్కలతో ఎగిరే సీతాకోక చిలుక!

భారతీయుల దృష్టిలో ప్రతిదీ భగవత్ స్వరూపమే! సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడే కొండల్నీ, గోవుల్నీ పూజించమని నందాదులకు సూచించాడు. ఈ భూమిని రక్షించడానికి శ్రీహరి చేపగా, తాబేలుగా, వరాహంగా అవతారాలెత్తాడు. గజముఖుణ్ని విఘ్నేశ్వరుడిగా పూజిస్తాం. కపివరుడైన హనుమంతుణ్ని పూజిస్తే శ్రీరాముని పూజించినట్లే! ఆంజనేయుడి గుండెలోనే తారక రాముడు కొలువై ఉన్నాడు. ఈ పౌరాణిక గాథల సారాంశం ఒక్కటే! భిన్న ఆకృతులతో కనబడే స్వరూపాలన్నీ భగవదంశలేగాని వేరుకాదు.

మానవుడు బుద్ధిజీవి. బుద్ధిని మంచికీ చెడుకీ- దేనికైనా ఉపయోగించవచ్చు. లోకమంతా తన చెప్పుచేతల్లో ఉండాలనుకోవడం రాక్షసత్వం. ప్రకృతిని వశం చేసుకొనే ప్రయత్నంలో మానవుడు రాక్షసుడవుతున్నాడు. ఒక్కొక్క జాతినీ హరిస్తున్నాడు. పట్టణాల్లో పిచ్చుకలు మచ్చుకైనా లేకుండా మాయమయ్యాయి. కాకులు కరవైపోతున్నాయి. రసాయన పదార్థాల దెబ్బకు ఇప్పటికే వేలకు వేల వృక్ష, జంతు జాతులు అంతరించిపోయాయి.

'బుద్ధి'కి పరమార్థం ఏమిటి? ప్రకృతిని భగవంతుని ప్రసాదంగా స్వీకరించి పరిరక్షించడం. 'బుద్ధిహీనత' అంటే? ప్రకృతిని పరిమార్చడం. కొండలను బండరాళ్ల కుప్ప అనుకుంటాం. హిమాలయాలు మాయమైన మరుక్షణం మన దేశం మనగలుగుతుందా? జీవనదులు ప్రవహిస్తాయా? ఇవన్నీ అంతరించిపోయిన తరవాత ఆ ప్రాంతానికి ఒక అందమా చందమా, ఒక చెట్టా పుట్టా? అప్పుడు కనబడే దృశ్యం ఒకటే! ఎటు చూసినా 'కాంక్రీటు' అరణ్యాలు. బండగుండెల మనుషులు. జీవజాలపు అస్తికల పర్వతాలు! ఒక వైవిధ్యానికి తావులేదు. ఎటు చూసినా ఒకే జీవజాతి. అదే మానవజాతి. చోటుకోసం, నీటికోసం, తుదకు గాలికోసం పోటీపడే మానవజాతి! పేరుకు మానవులు. ప్రవర్తనలో దానవులు. దేవాలయ స్థలాలూ, ఆస్తులూ వారి ఆకలికి చాలవు. వారి తర్కం ఒక్కటే! 'మనకే గతి లేకపోతే ఈ రకరకాల జీవులన్నింటినీ రక్షించడమేమిటి? వాటన్నింటినీ మనం ఆహారంగా ఉపయోగించుకుంటే తప్పేమిటి? పాపంలేదు. పుణ్యం లేదు! మన ఉనికే సత్యం, మిగతాదంతా కల్పన!' ఈ తర్కం కర్కశత్వానికి దారి తీస్తుంది. తన ఉనికిని రక్షించుకునే ప్రయత్నంలో సాటి జీవులకు మనుగడ లేకుండా చేస్తాడు. తెల్లవాడు లోకాన్నంతా తెల్లవాళ్లే పరిపాలించాలనుకుంటాడు. తెల్లతోలు గల మానవజాతి శ్రేష్ఠమైనదని నమ్మిస్తాడు. ఎదిరిస్తే ప్రాణాలు హరిస్తాడు. 'తెల్లగా ఉండటం అందం' అని అందరూ భ్రాంతిపడేలా చేస్తాడు. కానీ లోకంలో ఎంత వైవిధ్యం ఉంది. అందం రంగుకు సంబంధించిన సంగతి కాదు. కృష్ణుడిది ఏ రంగు? ఆ నల్లనివాడి దివ్య సౌందర్యాన్ని దర్శించి భక్తులు ధన్యులయ్యారా లేదా? అది త్రిజగన్మోహనమా కాదా? ఒక్కొక్క దేవుడు ఒక్కొక్క రంగు. ఒక్కొక్క దైవానికి ఒక్కొక్క వాహనం! అంతా వైవిధ్యమే! అదే స్వామి- శ్రీరంగంలో ఒకరీతి, పండరి క్షేత్రంలో ఒకతీరు. అందంలో, అలంకారంలో... ఎంత వైవిధ్యం! అదే కన్నుల పండుగ! ఈ వైవిధ్యమే జీవితాన్ని రంగుల కలగా మారుస్తుంది. కష్టాలను మరపిస్తుంది. మనం చేసే అలంకారాల్లోనే ఇన్ని రకాలుంటే, దేవుడి సృష్టిలో ఇంకెన్ని ఉండాలి? వైవిధ్య భరితమైన ఈశ్వర సృష్టిని రక్షించడానికే మానవుడికి 'బుద్ధి'ని ప్రసాదించాడు. ఆ బుద్ధి సరైన విధంగా ఉపయోగించేటట్లు చేయమని తిరిగి ఆ పరమేశ్వరుణ్నే ప్రార్థించవలసివస్తోంది.


దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

ఈ-టెండరు నెం. డివై.సిఇ-జిఎస్-బిజెడ్‌ఎ-19-2023-24 తేది. 21.08.2023 (ireps.gov.in ద్వారా) టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండరు/సింగిల్ ప్యాకెట్ సిస్టం ఆఫ్ టెండరింగ్ ద్వారా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.: 1 టెండరు నెం.: డివై.సిఇ-జిఎస్-బిజెడ్‌ఎ-19-2023-24 తేది. 13.08.2023 పని వివరణ: విజయవాడ డివిజన్- గతిశక్తి యూనిట్-సాయిల్ ఇన్వెస్టిగేషన్, టోటల్ స్టేషన్/డిజిపిఎస్‌తో డిటైల్డ్ సర్వే, కింద తెలుపబడిన లెవెల్ క్రాసింగ్ గేట్ల యందు ఆర్‌ఓబిల నిర్మాణం కొరకు జిఎడి తయారు చేయుట మరియు అలైన్‌మెంట్ చేయుట. 1) ఎస్‌ఎల్‌ఓ-డివిడి సెక్షన్: 19 నెంబర్లు (నెం. 427, 433, 436, 437, 438, 440, 443, 444, 445, 450, 451, 463, 469, 472, 476ఎ, 475, 478, 481 & 482. 2) ఆర్‌జెవై-ఎస్‌ఎల్‌ఓ సెక్షన్: 117 నెంబర్లు (365, 367, 368, 369, 379, 376, 377, 379, 380, 383, 384, 387, 388, 391, 394, 400 & 402 3) బిజెడ్‌ఎ- ఎన్‌డిడి సెక్షన్: 19 నెంబర్లు (9, 14, 27, 49, 50, 5, 118ఎ, 74, 82, 96, 97, 107, 140, 151, 7.8, 120, 143 & 159 4) బిజెడ్‌ఎ- ఎస్‌ఎస్ సెక్షన్: 5 నెంబర్లు (1, 4, 5, 13 & 23 5 నెంబర్లు.) 5) జిడివి-ఎంటిఎం సెక్షన్: 6 నెంబర్లు (1, 16, 17, 31, 32 & 44 మరియు 6) ఎస్‌ఎల్‌ఓ-సిఓఎ సెక్షన్: 3 నెంబర్లు (నెం. జిపి1/1ఎ, 6 & 12. టెండరు విలువ: (రూ): 42448590.93 ధరావత్తు: (రూ): 362300.00 పూర్తి చేయు కాలము: (06) ఆరు నెలలు టెండరు ఫారం వెల (రూ): లేదు మూసివేయు తేదీ మరియు సమయం 08.09.2023 గం. 15.00లకు

1. బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ https://ireps.gov.in లోకి లాగిన్ అవ్వండి
2. ధరావత్తు మరియు టెండరు డాక్యుమెంట్‌కు సంబంధించిన చెల్లింపులను నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్ వే సౌకర్యముల ద్వారా ఐఆర్‌ఈపిఎస్ లో లభించునట్లు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించవలెను.
3. టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్ ద్వారా టెండరు ముగించు తేదీకి 15 రోజుల ముందు వరకు దాఖలు చేయుట/పాల్గొనుట చేయవచ్చును.
4. టెండరు సమర్పించు/బిడ్డింగ్ కాలమునకు ముందు తేదీ వరకు ఏవైనా సవరణలు (ఆన్‌లైన్ ద్వారా జారీ కాబడినవి మాత్రమే) కలవేమో తెలుసుకొనుట కొరకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించగలరు.

A1328 డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, విజయవాడ

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


## శాట్‌లో గురు కులాల విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ల సొసైటీ కు చెందిన ముగ్గురు విద్యార్థులు స్కాలస్టిక్ అప్టిట్యూడ్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అమెరికా లో కంప్యూటర్స్ సైన్సు లో డిగ్రీ చదివేందుకు ఎంపిక అయ్యారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగింది. గౌలిదొడ్డి నుండి సృజన సింహ, అనూహ్య, జీవి గూడెం నుండి చరణ్యలకు అమెరికా విశ్వవిద్యాలయాల నుంచి ఉపకార వేతనం కూడా లభించింది. మూడు సంవత్సరాల పాటు వీరు విద్య ను అభ్యసించనున్నారు. కోర్సు శిక్షణా డైరెక్టర్ మూర్తి పాలాస, అధ్యాపకులు వి.మహేశ్, కె.కుమార్, వి.మహేశ్వరి, కే. వసంతలు వీరిని అభినందించారు.

## జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి పద్మశ్రీ,ద్వారంపూడి,మాజీ మేయర్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యురాలిగా ఎన్నికైన కర్రి పద్మశ్రీ.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులతో కలిసి మంగళవారం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన కర్రి పద్మశ్రీకి ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనుమతి లేకుండా స్కానింగ్ సెంటర్స్ నడపకూడదు

### కొత్తగా 5 స్కానింగ్ కేంద్రాలకు అనుమతి



విజయనగరం: ప్రైవేట్ గా నడుపుతున్న స్కానింగ్ కేంద్రాలను పిసిపిఎన్డిటి కమిటీ సభ్యులు తరచుగా తనిఖీలు చేయాలని, నిబంధన మేరకు నడపని స్కానింగ్ కేంద్రాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిసిపిఎన్డీటీ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు 5 దరఖాస్తులు, రెన్యూవల్ కోసం 4 దరఖాస్తులు అందినట్లు డి ఎం హెచ్ ఓ డా.భాస్కర రావు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించడమే కాకుండా కమిటీ సభ్యులతో కూడా తనిఖీ చేయించి అనుమతిచ్చారు. స్కానింగ్ కేంద్రాల్లో ఫారం -ఎఫ్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని, ఈ రికార్డులను కమిటీ సభ్యులు, సంబంధిత వైద్యులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని సూచించారు. ఇద్దరు పిల్లల తర్వాత కుటుంబ నియంత్రణ పాటించేలా చూడాలని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే గర్భ స్రావాలను సమీక్షించాలని అన్నారు. సఖి గ్రూప్ లకు గర్భ స్రావాల వలన జరిగే నష్టాల పై అవగాహన కలిగించాలని అన్నారు.

ఈ సమావేశంలో డి.ఐ.ఓ డా.అచుతకుమారి, దిశ ఎస్.ఐ పద్మావతి, పిపి జయలక్ష్మి, నేచర్ సంస్థ ప్రతినిధి దుర్గ, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి మున్సిపాలిటీ ధర్మవరం వీధిలో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం ఆయన అభిమానులు,జనసైనికులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం యలమంచిలి జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కొఠారు నరేష్ కేక్ కట్ చేసి అభిమానులందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు,జనసైనికులైన భాను,తాతారావు, నాగేశ్వరరావు, కుమార్, సాయి,పవర్ స్టార్ పాల్గొన్నారు.

## మణి భూషణ్ దర్శకత్వంలో వెబ్ ఎపిసోడ్ "స్మైల్స్ ఐలాండ్ " విడుదల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు డిజిటల్ వీడియోస్ వారి నిర్వహణ లో దిగ్విజయంగా నడుస్తున్న వెబ్ ఛానల్ టీవీ టూరిజం వారి సమర్పణలో అత్యున్నత ప్రజాధారణ పొందిన వెబ్ సిరీస్ " మన టౌన్ లో "- భాగంగా ఎపిసోడ్-5 " స్మైల్స్ ఐలాండ్ " డెంటల్ అండ్ కాస్మెటాలజీ క్లినిక్ వారి సేవలను ప్రపంచ పర్యాటకులకు మరియు విశాఖ ప్రజలకు అవగహన పరిచే చిత్రం విడుదలకార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. జాతీయ టూత్ ఫెయిరీ డే ఆగస్ట్ 22 న జరుగుతున్నా సందర్భంగా ఈ చిత్రాన్ని టీవీ టూరిజం ఛానల్ లో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి చేతులమీదుగా ముఖ్య అతిథి సన్ మూర్తి మరియు డాక్టర్ షాలిని , రంగనాయకులు మాస్టర్ లాంటి ప్రముఖల సమక్షం లో క్లిక్ చేసి విడుదల చేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సన్ మూర్తి మాట్లాడుతూ పంటి సంరక్షణ అనేది చాల అవసరం అని , పిల్లలు , పెద్దలు ఆరోగ్యకర అలవాట్లద్వారా దంతాలను కాపాడుకోవచ్చని, అధునాతన వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ పాలపళ్ళు ఊడినప్పుడు పురాతన కాలం లో వాటిని చెట్టు వద్ద చిన్న గొయ్యి తీసి పాతిపెట్టి మంచిపళ్ళు రావాలని దేవుడ్ని ప్రార్థించేవారు. పళ్ళు అనేవి మన జీవన విధానం లో ప్రముఖ పాత్ర పోషిస్తూ వాటి రక్షణకు ఎన్నో ఏళ్ల క్రితమే అంకురార్పణ జరిగింది. అందుకే ప్రతి ఏటా నేషనల్ టూత్ ఫెయిరీ డే ని ప్రపంచ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. విశాఖ నగరం లో అన్ని సదుపాయాలు కలిగిన అడ్వాన్స్ డెంటల్ అండ్ కాస్మెటాలజీ సేవలు అందరికి తెలిసేలా ఈ చిత్రం పూర్తి అవగహన కలిగిస్తున్నదని వీరి సేవలు అందురు వినియోగించుకొని దంత సమస్యలకు పరిష్కారం పొందాలని కోరారు. ఈ చిత్రాన్ని టీవీ టూరిజం ఛానల్ లో వీక్షించవచ్చని తెలియజేసారు . ఈ సందర్భంగా డాక్టర్ షాలిని మాట్లాడుతూ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వి టి టి ఎఫ్ వారు ఉచిత దంతవైద్య శిభిరం నిర్వహిస్తున్నారు, వారికీ కావలసిన అన్ని సదుపాయాలు అందిస్తున్నామని , కావున దంత సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ ఉచిత సేవ వినియోగించుకోవాలని కోరుతున్నాం . ఎలాంటి దంత మరియు కాస్మెటాలజీ సమస్యలు ఉన్న ఉచిత కన్సల్టేషన్ కోసం ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలంటే ఈ నెంబర్ కాల్ చేసి 9848418582 మీ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు ఈకార్యక్రమం అనంతరం పలువురు ఉచిత దంత వైద్య సేవలు వినియోగించుకున్నారు . ఈ కార్యక్రమం లో సీఈఓ సీతారామ స్వామి, ఎడిటర్ నీరజభూషణ్, హీరో నిర్మాత ఆదిత్యభూషణ్, మురళి , వెంకటరమణ,శాంతి , భారతమ్మ , లావణ్య,కిరణ్మయి , విజయ, లక్ష్మి , హేమంత్ , విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.



'నాలుగో తరం అబ్బాయిలతో రాఘవేంద్రరావు. మనవడు కార్తికేయ, పవన్ కుమారుడు అకీరా నందన్

## బెజవాడలో స్థల వివాదం

### వైకాపా దెబ్బకు విలవిల్లాడుతున్న ప్లాట్ల యజమానులు

విజయవాడ: నగర శివారు ఒకటో డివిజన్‌లోని ఓ ప్రైవేటు నివాస ప్లాట్లపై వైకాపా నాయకుల కన్ను పడటంతో వాటిని ఆక్రమించే ప్రయత్నం చేశారు. అడ్డొచ్చిన స్థల యజమానులను చితకబాది.. దిక్కున్నచోట చెప్పుకోండి అనటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే.. గుణదల ఒకటో డివిజన్ పరిధిలోని రీ సర్వే నెంబరు 117/2లో ఉన్న 16 ప్లాట్లను నిరుద్యోగులైన కొందరు 15ఏళ్ల క్రితం కొనుగోలుచేశారు. కాగా, ఈ ప్లాట్లకు తామే హక్కు దారులమంటూ వైకాపాకు చెందిన కొందరు నాయకులు.. స్థానిక నేత పేరు చెప్పుకొని ప్లాట్లకు కంచె అడ్డుగా వేసి యజమానులను బెదిరించే ప్రయత్నం చేశారు. దీంతో బాధితులు మూకుమ్మడిగా వారి ప్లాట్లలోకి వెళ్లే ప్రయత్నం చేయగా.. వైకాపా నాయకులు, ఓ మహిళ హల్‌చల్ చేశారు. అడ్డొచ్చిన ప్లాట్ల యజమానులపై దాడికి దిగారు.

బాధితుల పక్షాన విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అనుచరులు మద్దతు ఇవ్వగా.. ఆక్రమణ దారుల పక్షాన తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దేవినేని అవినాష్ వర్గీయులు మద్దతుగా వచ్చినట్టు సమాచారం. ఇరు వర్గాలు వైకాపా మద్దతు దారులు కావటంతో గుణదల పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. అసలు అక్కడ గొడవేం జరగలేదని తొలుత పోలీసులు బుకాయించారు. గొడవ జరిగిన వీడియోలు బయటకు రావడంతో కంగుతిని.. బాధితులు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైకాపా నాయకుల దెబ్బకి ప్లాట్లు కొన్న నిరుద్యోగులు విలవిల్లాడుతున్నారు.

## బైక్ ఢీ కొనడంతో పెట్రోల్ లీక్.. బస్సు దగ్ధం



శామీర్‌పేట: బైక్ ఢీ కొట్టడంతో బస్సు పూర్తి దగ్ధమవడమే కాకుండా ఓ వ్యక్తి మృతి చెందాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలంలోని జీనోమ్ వ్యాలీ ఠాణా పరిధిలో ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..


సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని వరదరాజపురానికి చెందిన సంపత్ (26).. యూజే ఫార్ములా కంపెనీలో పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో విధుల నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా.. కొల్తూరు వద్ద ప్రధాన రహదారిపై తుర్కపల్లి నుంచి ఎదురుగా వస్తున్న ఓ ఫార్మా కంపెనీకి చెందిన బస్సును ఢీ కొట్టాడు. ఈ ఘటనలో సంపత్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆపై బైక్ పెట్రోల్ ట్యాంక్ లీకై మంటలు చెలరేగి బస్సుకు అంటుకున్నాయి. దీంతో బైక్‌తో పాటు బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదాన్ని గుర్తించి బస్సులోని ప్రయాణికులు వెంటనే కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరరం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

## బొగ్గు గనిలో పేలుడు.. చైనాలో 11 మంది దుర్మరణం

బీజింగ్: చైనాలోని ఓ బొగ్గు గనిలో పేలుడు సంభవించడంతో 11 మంది దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే.. షాంగ్జీ ప్రావిన్స్‌లోని జింటాయ్ బొగ్గు గనిలోకి సోమవారం రాత్రి సుమారు 90 మంది కార్మికులు పనికి వెళ్లారు. 8.26 గంటల సమయంలో గనిలో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. దాంతో లోపలున్న వారిలో 9 మంది మంటల్లో చిక్కుకుపోయారు. ఈ సమాచారం మంగళవారం ఉదయం అధికారులకు తెలిసింది. ప్రమాదానికి గురైన కార్మికుల నుంచి తమకు ఎలాంటి సంకేతాలు రాలేదని అధికారులు చెప్పారు. తీవ్ర గాయాలతో ఇద్దరు కార్మికులు గని నుంచి బయటపడ్డారు. అయితే చికిత్స నిమిత్తం వారిని ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతిచెందారు. ఇదే ప్రమాదంలో మరో 11 మంది స్వల్పంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. పేలుడు సంభవించడానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చైనా గనుల్లో పనిచేసే కార్మికుల భద్రతను ఇటీవలి కాలంలో గణనీయంగా పెంచారు. గతంలో తీవ్ర ప్రమాదాలు జరిగినా ఆ విషయాలు వెలుగులోకి వచ్చేవి కావు. ప్రస్తుతం ఇలాంటి వార్తలను ప్రసారం చేయడానికి చైనీస్ మీడియా ఆసక్తి చూపిస్తోంది. గత ఫిబ్రవరిలో ఉత్తర ఇన్నర్ మంగోలియా ప్రాంతంలో ఒక బొగ్గు గని కూలి పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. పలు వాహనాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. ఈ ప్రమాదంలో 53 మంది చనిపోయారని అధికారులు జూన్ నెలలో ప్రకటించడం గమనార్హం.

# రక్తాన్ని పెంచే జ్యూస్‌లు



రక్తహీనత అనేది ఎర్ర రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్ పరిమాణంలో తగ్గుదల కారణంగా వచ్చే సమస్య. ఫలితంగా రక్తంలో ఆక్సిజన్ తగ్గుతుంది. ఇది వివిధ రకాల వైద్య, ఇతర రకాల వైద్య, భౌతిక కారకాల కారణంగా వచ్చే సమస్య. ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వస్తుంది. దీంతో అనేక సమస్యలు ఎదురవుతాయి. అలా కాకుండా రక్తాన్ని పెంచే ఫుడ్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో ఇప్పుడు ఈ ఆర్టికల్‌లో తెలుసుకుందాం.

సాధారణంగా, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం వల్ల వ్యక్తుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. జెనెటిక్ డిస్పొజిషన్స్, ఎండోక్రైన్ డిజార్డర్స్ కూడా రక్తహీనతకు దారితీసే కారకాలు. ఆయుర్వేదం ప్రకారం, శరీరంలో అసహజమైన దిశలో ప్రవహించే వికృత పిత్త దోషం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి.

రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఆహారంలో ఇనుము, విటమిన్ బి 12 ఎక్కువగా ఉండే పదార్థాలను తినడం, చిప్స్, ఊరగాయలు, పులియబెట్టిన ఆహారాలు, చేపలు, మొదలైన పులుపు, కారం, ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. దానిమ్మ, జామకాయ, నారింజ, అత్తిపండ్లు, యాపిల్స్, బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా భోజనంలో చేర్చుకోవాలి. పప్పులు, మాంసాలు, మెంతులు, నువ్వులు, ధనియాల వంటి విత్తనాలు తీసుకుంటే మంచిది. ఎందుకంటే ఇందులో ఐరన్, ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

తిప్పతీగ, లోధ్రా, మండూర, పునర్నవ వంటి ఆయుర్వేద మూలికలు కూడా రక్తహీనతను తగ్గిస్తాయి. ఉత్తమ ఫలితాల కోసం ఆయుర్వేద నిపుణులని సంప్రదించిన తర్వాత తీసుకో వాలని అంటారు.

దానిమ్మ, గూస్బెర్రీ, నారింజ, అత్తిపండ్లను, యాపిల్స్ వంటి పండ్లు, కూరగాయల రసం తీసుకోవాలి. బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పదార్థాలతో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేందుకు స్మూతీ తయారు చేయండి. మెంతులు, నువ్వులు, ధనియాలను కూడా రసంలో వేయొచ్చు. ఎందుకంటే, అవి ఇనుము, ముఖ్య పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి రక్తహీనత రోగులకు సహాయపడతాయి. ప్రూనే జ్యూస్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే అద్భుత మొక్క ఆధారిత డ్రింక్. తిప్పతీగ కూడా రక్తహీనత సమస్యను దూరం చేస్తుందట.

సిట్రస్ జ్యూస్, విటమిన్ సి ఎక్కువగా ఉండే ఇతర ఆహారాన్ని అదే టైమ్‌లో ఐరన్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా మీరు మీ శరీరంలో ఐరన్ గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆరెంజ్ జ్యూస్, ఇతర సిట్రస్ డ్రింక్స్‌లో విటమిన్ సి ఉంటుంది. ఇది మీ శరీరంలోని ఐరన్ గ్రహించడాన్ని మెరుగుపరుస్తుంది. బ్రోకలీ విటమిన్ సి కి మంచి మూలం.

# గుండెనొప్పి వచ్చేముందు కనపడే లక్షణాలు



ఈ మధ్యకాలంలో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా మహమ్మారి వచ్చినప్పటి నుండి కూడా చాలా మంది హృదయ సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. ఏది ఏమైనా మనం తీసుకునే ఆహారం, సరైన జీవన విధానం బాగుంటే తప్పకుండా ఆరోగ్యం బాగుంటుంది.

హార్ట్ ఎటాక్ అనేది సాధారణంగా కార్డియో వాస్కులర్ సమస్య. విశ్వ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. పురుషులు మరియు మహిళలు కూడా హార్ట్‌ఎటాక్ సమస్యలతో బాధ పడుతున్నారు. అయితే పురుషులతో పోల్చి చూస్తే మహిళలకు ఈ సమస్య ఎక్కువగా వస్తోంది. వాళ్లలో సివియర్‌గా ఉంటుంది అని తెలుస్తోంది. అయితే పురుషుల్లో హృదయ సంబంధిత సమస్యలను డిటెక్ట్ చేయొచ్చు.

కానీ మహిళల్లో సమస్యను డిటెక్ట్ చేయడం కాస్త కష్టమే అని రీసెర్చర్లు అంటున్నారు. ముందుగా లక్షణాలను గుర్తించి మెడికల్ సపోర్ట్ తీసుకోవడంతో కొంత పర్వాలేదు అంటున్నారు నిపుణులు. అయితే ఈ రోజు మనం హృదయ సంబంధిత సమస్యల గురించి ఎన్నో విషయాలు తెలుసుకుందాం. ముఖ్యంగా మహిళల్లో వచ్చే హృదయ సంబంధిత సమస్యల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చూసేద్దాం. మరి ఆలస్యం ఎందుకు దీనికోసం ఇప్పుడే పూర్తిగా చూసేయండి.

నిజంగా హృదయ సంబంధిత సమస్యలు చాలా సడన్‌గా వస్తాయి. దీని వల్ల కనుక్కోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలానే మెడికల్ సపోర్ట్ కూడా ఉండదు. సాధారణంగా పురుషులు హృదయం కంటే మహిళలు హృదయం చిన్నగా ఉంటుంది. అలానే గుండెల్లో ఉండే వాల్స్ చాలా సన్నగా ఉంటాయి. దీనితో పురుషుల్లో కంపేర్ చేసుకుంటే మహిళల్లో పది శాతం రక్తం తక్కువ పంపిణీ అవుతుంది. అదే విధంగా మహిళలు ఎక్కువ ఒత్తిడికి కూడా గురవుతుంటారు. దీంతో పల్స్ రేటు పెరిగిపోతుంది.

అప్పుడు రక్తంని గుండె ఎక్కువ పంప్ చేస్తుంది. అదే ఒకవేళ పురుషుడు ఒత్తిడికి గురైతే బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అయితే బయోలాజికల్ పరంగా చూసుకున్నట్లయితే మహిళలు హృదయ ఆరోగ్యానికి మరింత శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే హార్ట్ ఎటాక్లని ముందుగా గుర్తించడం కష్టం.

**మహిళల్లో వచ్చే సమస్యలు:** అయితే మహిళల్లో వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఇప్పుడు చూద్దాం. మహిళలల్లో కార్డియో వాస్కులర్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలానే ఎండో మెట్రియాసిస్, ఓవరీ డిసీజ్, డయాబెటిస్, హైబీపీ ప్రెగ్నెన్సీ సమయంలో రావడం లాంటి వాటి వల్ల హార్ట్ ఎటాక్ చాన్సులు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా మహిళలు హై బీపీ, హై బ్లడ్ షుగర్ లెవెల్స్, హై కొలెస్ట్రాల్ లెవెల్స్ స్మోకింగ్ అండ్ ఒబెసిటీ సమస్యలనే పురుషులులాగే ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక పురుషులతో కంపేర్ చేసి చూస్తే మహిళల్లో హార్ట్‌ఎటాక్ సమస్యలు ఎక్కువ అవుతాయి.

**మహిళలకి ఇబ్బంది ఉండదా:** సాధారణంగా మనం సినిమాల్లో చూసినట్లయితే హార్ట్‌ఎటాక్ రాగానే చెస్ట్ పెయిన్ వస్తుంది ఎందుకంటే బ్లడ్ ఫ్లో గుండెలో తగ్గుతుంది. కానీ మహిళలకి హార్ట్‌ఎటాక్ సమయంలో చెస్ట్ పెయిన్ రాదు. ఇతర కొన్ని లక్షణాలు వాళ్ళలో కనిపిస్తాయి. దీని కారణంగా ట్రీట్మెంట్ చేయడం కూడా కష్టం అవుతుంది.

ఎందుకంటే లక్షణాలని గుర్తించలేరు కాబట్టి దీని కారణంగా మరింత ప్రమాదంగా మారుతుంది. కొందరు మహిళల్లో చెస్ట్‌లో నొప్పి ఉండే అవకాశం ఉంటుంది. హార్ట్ ఎటాక్ రావడానికి కొన్ని వారాల ముందు చెస్ట్ పెయిన్ వచ్చే అవకాశం ఉంటుంది. కానీ దానిని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే చాలా తక్కువ మందిలో మాత్రమే ఈ లక్షణాన్ని మనం గుర్తించవచ్చు.

**వయసు ప్రభావం:** మహిళలు బాగా పెద్దవాళ్ళు అయినప్పుడు ఈ సమస్యలు వస్తాయి. ఈస్ట్రోజన్ లెవెల్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూసుకుంటాయి. 60 ఏళ్ళు వచ్చే సరికి ఈస్ట్రోజన్ లెవెల్స్ తగ్గుతాయి. దీని కారణంగా కార్డియో వాస్క్యులర్ సమస్యలు డెవలప్ అవుతాయి. పైగా ఆ వయసు చేరుకునేటప్పటికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ చాలా ప్రమాదకరంగా మారుతుంది.

**మహిళల్లో హార్ట్ ఎటాక్ యొక్క లక్షణాలు :** ఇక మనం మహిళల్లో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు చూడొచ్చు అనేది చూస్తే పురుషుల్లో ఉండే లక్షణాలు మహిళల్లో కనపడవు. అయితే మహిళల్లో ఎలాంటి లక్షణాలను మనం గుర్తించవచ్చు అనేది చూస్తే హార్ట్ ఎటాక్ సమస్య ఉంటే గుండె బాగా బరువుగా ఉన్నట్లు పిండేసినట్లు అనిపిస్తుంది. అలానే చాలా అన్‌కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది. అదే విధంగా కొంచెం నొప్పి కూడా ఉంటుంది. చేతులు, మెడ, నడుము భాగాల్లో నొప్పులు వస్తాయి.

మెడ, చేతులు, నడుము ఇలా కొన్ని శరీర భాగాల్లో నొప్పి కలుగుతుంది. ఇవి హార్ట్ ఎటాక్ లక్షణాలు అవ్వచ్చు. అలానే కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఏదో ఏనుగు మీద కూర్చున్నంత ఒత్తిడి పడింది అంటే కచ్చితంగా అది హార్ట్ ఎటాక్ లక్షణం అని చెప్పొచ్చు. అలానే గుండెలో మంట, స్టమక్ క్యాన్సర్ లాంటి లక్షణాలు కూడా కనపడే అవకాశం ఉంటుంది.

ఈ మధ్య కాలం లో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కాబట్టి మహిళలు అయినా పురుషులైనా చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు హృదయానికి మేలు చేసే పద్ధతులు పాటించాలి. సరైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఒత్తిడి లేకుండా ఉండడం, సమాన బరువు ఉండడం, స్మోకింగ్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం ఇలా తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే కచ్చితంగా ఆరోగ్యంగా ఉండొచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా హృదయ సంబంధిత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని మంచిగా జీవన విధానాన్ని పాటించి ఆరోగ్యంగా జీవించండి.

# ఏ నూనెలో ఏముంది !



చాలా మందికి జుట్టు ఊడిపోతుంటుంది. పర్యావరణ కాలుష్యం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, చెడు అలవాట్లు, కఠినమైన నీరు జుట్టుపై ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇది అనేక కారణాల వల్ల వస్తుంది. మనం ప్రతిరోజు 100 వెంట్రుకలు కోల్పోవడం సాధారణమైనప్పటికీ, మీరు మీ వేళ్ళతో జుట్టుని సరిచేసినప్పుడల్లా మరింత జుట్టు ఊడుతుంది. అటువంటి జుట్టు రాలడం పరిస్థితులను పరిష్కరించేందుకు 5 బెస్ట్ ఆయిల్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ఇవి మీ జుట్టు సమస్యల్ని తీర్చి త్వరగా పెరిగేలా చేస్తాయి. మీరు చేయాల్సిందల్లా ఆయిల్ డిస్పెన్సర్ బాటిల్‌లో అన్ని నూనెలను సమానంగా కలిపి వారానికి రెండు సార్లు వాడండి.

**కొబ్బరి నూనె:** ఇండియాలో ఉత్పత్తి చేసిన కొబ్బరి నూనె ప్రొటీన్ లోపాన్ని సరిచేస్తుంది. కొబ్బరి నూనెతో రెగ్యులర్‌గా మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి, మెత్తగా చక్కగా కనిపిస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాట్ చైన్స్ క్యూటికల్స్‌ని తగ్గిస్తాయి. జుట్టుని లోతుగా హైడ్రేట్ చేస్తాయి.

**ఆముదం:** ఇతర నూనెల మాదిరిగా కాకుండా, ఆముదంలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల తలకి పోషణని అందిస్తుంది. జుట్టు సాఫ్ట్‌గా మారేందుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది జుట్టుని బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీంతో మీ సమస్య పరిష్కారమవుతుంది.

**బాదం నూనె:** పొడి జుట్టు చివర్లు చాలా రఫ్‌గా ఉంటాయి. పెళుసుగా మారి ఊడిపోతుంటాయి. ఈ సమస్యను తగ్గించుకోవాలంటే బాదం నూనె రెగ్యులర్‌గా అప్లై చేయండి. తక్కువ డ్యామేజ్ అయిన జుట్టు చివర్లు దీని ద్వారా తగ్గుతాయి. బాదం నూనెలో ఎక్కువగా విటమిన్ ఇ ఉంటుంది. ఇది సహజ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, రిపేర్ చేస్తుంది.

**ఆలివ్ ఆయిల్:** ఆలివ్ ఆయిల్ జుట్టు రాలడానికి కారణమయ్యే డై హైడ్రోటెస్టోస్టిరాన్, డిహెచ్‌టీ అనే హార్మోన్‌ని బంధించకుండా నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మీ జుట్టులో చుండ్రు ఉంటే ఆలివ్ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్ లక్షణాలు దానిని క్లియర్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ మాయిశ్చరైజింగ్ ప్రభావాలు జుట్టుని పెరిగేలా చేస్తాయి.

**రోజ్ మెరీ ఆయిల్:** రోజ్ మెరీ ఆయిల్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించేందుకు మినాక్సిడిల్‌లా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఓ అధ్యయనం చెబుతుంది. మగవారి బట్టతల ట్రీట్‌మెంట్‌కి ఇది ఓ ఎంపిక. పొడవైన, మెరుస్తున్న జుట్టుని పొందాలంటే పైన చెప్పిన ఏదో ఒక ఆయిల్ లేదా అన్ని కలిపి దానికి 10 చుక్కల రోజ్‌మెరీ ఎసెన్షియల్ ఆయిల్ రాసి రెగ్యులర్‌గా మసాజ్ చేయండి. సమస్య పరిష్కారమవుతుంది.

# చింతపండుతో చెమక్కు మనిపించే అందం



కూరల్లో, పచ్చళ్లో పులుపు రుచి కోసం చింతపండును ఎక్కువగా వాడుతుంటాం. చింతపండు మీ చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచడానికీ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చింతపండులో విటమిన్స్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది?

**బ్లీచ్‌గా:** చింతపండు న్యాచురల్ బ్లీచ్‌గా సహాయపడుతుంది. కొద్దిగా చింతపండును తీసుకొని పావుగంట పాటు వేడినీటిలో నానబెట్టాలి. తర్వాత చింతపండును మెత్తగా పిసికి గుజ్జు తీయాలి. ఈ గుజ్జులో అరటిపండు గుజ్జు, శెనగపిండి వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి, చేతులకు అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇది బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి, చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న వ్యర్థాలను, డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగిస్తుంది. మీ చర్మాన్ని తాజాగా మారుస్తుంది.

**టోనర్‌గా:** రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత, ఈ మిశ్రమాన్ని దూదిలో ముంచి ముఖానికి అప్లై చేసుకోవాలి. పదిహేను నిమిషాలపాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇది న్యాచురల్ టోనర్‌లా పనిచేస్తుంది.

**స్క్రబ్:** చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్ స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. మీరు జిడ్డు చర్మం, మొటిమలతో బాధపడుతుంటే ఈ స్క్రబ్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.

**మొటిమలు తగ్గించండి:** టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. మొటిమల సమస్య ఉన్నవారు ఈ ప్యాక్ తరచుగా వేసుకుంటే మొటిమల సమస్యకు చెక్ పెట్టవచ్చు.

**చర్మం కాంతివంతంగా మెరవాలంటే :** ప్రకాశవంతమైన చర్మం కోసం కొద్దిగా చింతపండును తీసుకొని సరిపడినన్ని నీళ్లు పోసి కాసేపు వేడిచేయాలి. చల్లారిన తర్వాత చింతపండు నుంచి గుజ్జును వేరుచేయాలి. టేబుల్‌స్పూన్ గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

# వంటింటి శుభ్రం కోసం వంటింట్లోనే తయారయ్యే స్ప్రే



చాలా మంది ఇళ్ళల్లో నిమ్మకాయల్ని వాడుతుంటారు. వీటిని వాడాక ఆ తొక్కల్ని పారేస్తుంటారు. కానీ, ఈ తొక్కలతో కిచెన్ సింక్, ఎన్నో వస్తువుల్ని క్లీన్ చేయొచ్చు.

నిమ్మకాయల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిమ్మరసం తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. నిమ్మకాయల్ని ముఖ్యంగా ఆహారంలో తీసుకోవడం వల్ల విటమిన్ సి అందుతుంది. అంతేకాదు, ఈ నీటిని తీసుకుంటే చాలా వరకూ ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. అయితే, వీటి తొక్కల్ని అలానే పారేయకుండా కొన్ని పనులకి వాడొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

ఫ్రిజ్‌లో వాసన : ఫ్రిజ్‌లో అన్ని వస్తువులు పెడుతుంటాం. దాని వల్ల కొన్నిసార్లు ఫ్రిజ్ నుంచి వాసన వస్తుంటుంది. అలా కాకుండా ఉండాలంటే నిమ్మచెక్కని పెట్టండి. నిమ్మ తొక్కను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఫ్రిజ్‌లోని వాసన చాలా వరకూ పోతుంది.

నోటి ఆరోగ్యానికి: నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. విటమిన్ సి నోటి పరిశుభ్రతని, దంత సంరక్షణని కాపాడుతుంది. అదే విధంగా, రక్తపోటుని తగ్గించడంలో కూడా నిమ్మతొక్క బాగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండెకి మంచిది.

క్లీనింగ్ స్ప్రే : వాడిన నిమ్మతొక్కల్ని ఉపయోగించి క్లీనింగ్ స్ప్రే కూడా చేయొచ్చు. దీని వల్ల కిచెన్‌ని క్లీన్ చేయొచ్చు.

ఎలా చేయాలో చూద్దాం:

వాడిన నిమ్మ తొక్కల్ని చిన్నగా కట్ చేయండి. వీటిని స్ప్రే బాటిల్‌లో వేయండి. దానిలో అరకప్పు ప్లెయిన్ వెనిగర్ వేయండి. అందులోనే చెంచా ఉప్పు, డిష్ వాష్ లిక్విడ్ వేయండి. కొద్దిగా నీరు వేసి బాగా కలపండి. ఎలాంటి కెమికల్స్ లేని మంచి లెమన్ సెంటెడ్ క్లీనింగ్ స్ప్రే రెడీ అయినట్లే.

ఏమేం క్లీన్ చేయొచ్చొంటే:

ఈ స్ప్రేతో ఫ్రిజ్, గ్యాస్ స్టౌ, మిక్సీ, కిచెన్‌లోని వస్తువులు, కిచెన్‌లోని గ్యాస్ కౌంటర్ టాప్, అన్ని వస్తువుల్ని శుభ్రంగా క్లీన్ చేయొచ్చు. ఈ స్ప్రేతో క్లీన్ చేయడం వల్ల మురికితో పాటు జిడ్డు కూడా పోతుంది. దీంతో క్లీన్ చేశాక నీటితో కూడా క్లీన్ చేయడం మంచిది.

# బెల్లీ ఫ్యాట్‌కు మెంతులతో చెక్



పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాల చర్యలు తీసుకుంటుంటారు. కొంతమంది జిమ్‌లల్లో గంటల తరబడి చెమటలు చిందిస్తుంటే, మరి కొంతమంది తినే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ డైటింగ్ చేస్తుంటారు. అయినప్పటికీ చాలామందిలో నిరాశే కనిపిస్తుంటుంది.

అయితే బరువు తగ్గేందుకు మన వంట గదిలోనే అనేక ఔషధాలు ఉన్నాయన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అయితే అలాంటి ఔషధాల్లో మెంతులు ఒకటి. మెంతులు తినడం ద్వారా బరువు సులభంగా తగ్గవచ్చు. మెంతి గింజల్లో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. అవి సూపర్ ఫ్యాట్ బర్నర్‌గా పనిచేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

మెంతి గింజల్లో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, డీ పుష్కలంగా ఉన్నాయి. మీరు మెంతి గింజలను క్రమంగా ఉపయోగిస్తే బరువు సులువుగా తగ్గుతుంది. మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న కొవ్వును కరిగిస్తుంది. మెంతులు తినడం వల్ల డయాబెటిస్ రోగులకు చాలా ఉపయోగం కలుగుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతుంది.

మెంతి నీటితో ఎన్నో ఉపయోగాలు: బరువు తగ్గడానికి ఉదయం పరిగడుపున మెంతి నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళ నిద్రపోయే ముందు ఒక గ్లాసులో కొన్ని మెంతి గింజలు వేసి నాన బెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని తాగితే సరిపోతుంది. లేకపోతే మెంతులను నీటిలో మరిగించి తాగాలి. ఇలా చేస్తే శరీరంలోని కొవ్వు మొత్తం కరుగుతుంది. ఈ పానీయంలో జీరో కేలరీలే ఉంటాయి. దీంతోపాటు మెంతులు తింటే మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది.

మెంతి టీ: తక్కువ కేలరీల టీ తాగాలనుకుంటే మెంతి టీ ఉత్తమం. ఈ టీ ప్రత్యేకత ఏమిటంటే బెల్లీ ఫ్యాట్ (బొడ్డు చుట్టూ కొవ్వు) ను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఒక చెంచా మెంతులు, దాల్చిన చెక్క, కొద్దిగా అల్లం నీటిలో వేసి మరిగించి తాగాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువగా ఫ్యాట్ బర్న్ అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజూ తాగితే బరువు కూడా తగ్గవచ్చు.

హెర్బల్ టీ: బరువు తగ్గడానికి మెంతుల్లో తేనె కూడా వాడవచ్చు. తేనె రోగనిరోధక శక్తిని పెంచేది. కావున మెంతులను నీటిలో మరిగించి తేనే కలిపి తాగవచ్చు. వాటికి కొంచెం నిమ్మరసం జోడిస్తే హెర్బల్ టీ లాగా అవుతుంది.

# 43 వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వార్డు 80ఫీట్ రోడ్ ఆర్చ్ వద్ద కోటి 23లక్షల 38వేలు రూపాయల వ్యయంతో శ్రీనివాసనగర్, నందగిరినగర్, చెక్కుడురాయి బిల్డింగ్ ప్రాంతాల్లో బి.టి రోడ్లులు మరియు పలు అభివృద్ధి పనులు కోసం 43వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర్ మేయర్ హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఎస్ఈ వేణుగోపాల్, ఈఈ శ్రీనివాస్, డీఈ భరణి ఏఈ రవనమ్మ, 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, 43వార్డు నాయకులు తిరుపతిరావు, వల్లి, బైర వెంకట్, రమణా రెడ్డి, మహాదాశ్య గోపి, యం.సునీల్, యన్.కుమార్, నేపాల్ శ్రీను, ఖాదర్, రాణి, రమ, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చలో గాజువాక సభ విజయవంతం చేయండి

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 27న చలో గాజువాక సభను విజయవంతం చేయాలని చేనేత సంఘం జాతీయ అధ్యక్షుడు బండారు ఆనంద్ ప్రసాద్ కోరారు. మండల కేంద్రంలో మండలం చేనేత కార్మిక సంఘం కార్యదర్శి ఉప్పు బాబ్జి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాడుగుల, చోడవరం, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం, మండలాలకు చెంది సుమారు 200 మంది చేనేత కార్మికుల తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాన ని ఆయన హామీ ఇచ్చారు. అయితే వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 50 సంవత్సరముల నిండిన చేనేత కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించే వారన్నారు. అలాగే చేనేత కార్మికులకి గుర్తింపు కార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత నాలుగేళ్ల నుంచి 50 సంవత్సరములు పైబడిన చేనేత కార్మికులకు ఏ ఒక్కరికి పెన్షన్ సౌకర్యం కల్పించలేదని పలువురు చేనేత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 6,638 చేనేత కుటుంబాలు ఉన్నాయని, ఈ కుటుంబాలలో 50 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులు 48 మంది ఉన్నారని తెలిపారు.వారందరికీ పెన్షన్




ఇవ్వాల్సి ఉండగా గత నాలుగు ఏళ్ళు నుంచి ప లుమార్లు పాలకులు, అధికారులు దృష్టికి, తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని రాష్ట్ర చేనేత సంఘం డైరెక్టర్ పప్పు రమణ సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మగ్గం ఉన్నవాళ్లకే పథకాలు వస్తాయి అనడం ఇది ఎంతవరకు సమంజసమని ఆయన దుయ్య బట్టారు. పూర్వం ఏ కులానికి సంబంధించిన వ్యక్తులు ఆ కుల వృద్ధి చేసుకుంటూ జీవనం సాగించేవారున్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని అన్ని కులాల వారు అన్ని రకాల వృత్తులు సాగించడం వలన ప్రధాన వృత్తిదారుల జీవన ప్రమాణాలు పూర్తిగా కోల్పోయామన్నారు. కాబట్టి చేనేత జాతికి చెందిన ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. మగ్గం లేకపోతే తాము చేనేత కార్మికులము కాదా అని ప్రశ్నించారు. నేడు బట్టలు తయారు చేయాలంటే అనేక రకాల సాంకేతిక పరిశ్రమలు ఏర్పడడం వలన పేద కార్మికుల పొట్టలు పూర్తిగా కొట్టడం జరిగిందన్నారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించి ఆ జాతి వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. అలాగే నేతన్న నేస్తం ఏడాదికి 24 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. కానీ ఇది మగ్గం ఉన్నవాళ్లకే వర్తింపజేసి మగ్గం లేని వాళ్ళకి వర్తింపజేయకపోవడం పట్ల మిగిలిన చేనేత కార్మికులందరూ రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి చేనేత కార్మిక కులానికి చెందిన ప్రతి కుటుంబానికి వర్తింప చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఐడి కార్డులను కూడా అందించాలన్నారు. అలాగే గీత కార్మికులకు 50 సంవత్సరాల పైబడిన వారందరికీ పింఛను ఏ విధంగా ఇస్తున్నారో అదే విధంగా చేనేత కార్మికులకు కూడా పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. అంతే కాకుండా చేనేత కార్మికులను ఆర్థికంగా అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని అన్నారు. గత నాలుగేళ్ల నుంచి చేనేత కార్మికుల సమస్యలపై పోరాడుతున్నప్పటికీ, పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు . ఈనెల 27న చలో గాజువాక చేనేత కార్మికుల సమస్యలపై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి చేనేత కార్మికులందరూ చేయి చేయి కలిపి, భుజం భుజం తట్టి, ఐకమత్యంతో అందరూ కలిసికట్టుగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, జిల్లా చేనేత సంఘ అధ్యక్షుడు మాడెం సూరిబాబు, రాష్ట్ర చేనేత సంఘం డైరెక్టర్ పప్పు రమణ, జిల్లా చేనేత సంఘం డైరెక్టర్ దొడ్డి సురేష్, మండల చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి యు బాబ్జి, ఐదు మండలాలకు చెందిన చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ ఎన్నికల ధ్రువ పత్రం అందజేత

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలంలో పంచాయతీ వార్డు ఏకగ్రీవ ఎన్నిక ధ్రువ పత్రాన్ని ఎన్నికల అధికారి చైతన్య, ఎంపీడీవో వెంకన్నబాబు చేతుల మీదుగా అందజేయడం జరిగిందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థలో కారణాల వలన ఖాళీ ఏర్పడ్డ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 8వ తారీఖున విడుదల చేసిన విషయం తెలిసిందే అన్నారు. 8 నుంచి 10 వరకు నామినేషన్ల ప్రక్రియ మండలంలో జరిగిందన్నారు. అయితే కొగుంట గ్రామ పంచాయతీ రెండవ వార్డు తరపున గెలుపొందిన కంటుముఖి శ్రీనివాసరావు కోవిడ్‌తో మృతి చెందడంతో ఆ స్థానంలో ఖాళీ ఏర్పడింది అన్నారు. అదే స్థానానికి ఆయన భార్య కంటముఖి జానకి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటం వలన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి మంచి ఒరవడిక, మంచి ఆలోచన ప్రజలలో ఏర్పడడం చాలా శుభపరిణామని అన్నారు. ఈ కార్యక్రమంలో కవగుంట పంచాయతీ కార్యదర్శి స్వామి, ఈవోపీఆర్డి పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, సికింద్రాబాద్ వారికి ముఖ్య గమనిక

తూర్పు కోస్తా రైల్వే పరిధిలోని ఖుర్దా రోడ్‌లో మూడోలైనుకు సంబంధించి నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీంతో భారీ సంఖ్యలో రైళ్లను అధికారులు రద్దు చేశారు. భువనేశ్వర్, మంచేశ్వర్, హరిదాస్ పూర్-ధన్ మండల్ సెక్షన్‌లో ముందస్తు ఇంటర్ లాకింగ్ పనుల వల్ల రైలు సేవలను కొన్నిటిని రద్దు చేయగా మరికొన్నిటిని పాక్షికంగా రద్దు చేశారు.

ఈ జాబితాను రైల్వే ట్విటర్‌లో విడుదల చేసింది. ఈనెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 75 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భువనేశ్వర్-ముంబయి, హౌరా-సికింద్రాబాద్, భువనేశ్వర్-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే ఆరు సర్వీసులు ఈనెల 24వ తేదీ



నుంచి 30వ తేదీ వరకు భువనేశ్వర్‌కు బదులుగా ఖుర్దా రోడ్ నుంచే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రద్దయిన, పాక్షికంగా రద్దయిన రైళ్ల జాబితాను ఈస్ట్ కోస్ట్ రైల్వే ట్విటర్‌లో ఉంచింది.

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కూడా కొన్ని రైళ్లు రద్దయ్యాయి. విజయవాడ-గుండాలా సెక్షన్ పరిధిలో నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరుగుతుండటంతో వీటిని రద్దు చేశారు. ఈనెల 22వ తేదీ నుంచి నెలాఖరు వరకు వివిధ తేదీల్లో వీటిని రద్దు చేశారు. రద్దయిన వాటిలో విశాఖ-లింగంపల్లి జన్మభూమి, గరీబ్ రథ్ రైలుతోపాటు విశాఖ-చెన్నై, తిరుపతి-భువనేశ్వర్, హైదరాబాద్-కటక్ వంటి రైళ్లను కూడా రద్దు చేశారు. విజయవాడ-మచిలీపట్నం, విజయవాడ-నర్సాపురం మధ్య నడిచే రైళ్లకు స్టాప్స్ మార్చారు. బాలసోర్ వద్ద జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా అన్ని జోన్లలో ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనులుర జరుగుతున్నాయి. దీంతో ఆయా స్టేషన్ల మధ్య తిరిగే రైళ్లను వారం పాటు రద్దుచేశారు.

# విలేకరిపై దాడి చేసిన అధికార పార్టీ నాయకుడు

## పలు జర్నలిస్ట్ సంఘాలు సంఘీభావం

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ ప్రెస్ క్లబ్ సభ్యుడు విశాలాంధ్ర విలేఖరి పల్లి వెంకటరమణ (శ్రీను)పై పెదముసిడి వాడ గ్రామంలో అధికార పార్టీ నాయకుడు విధులు ముగించుకొని పరవాడ గ్రామంలోని తన ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో పెదముసిడి వాడ సబ్ స్టేషన్ వద్ద కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి పల్లా అప్పారావు ఎలియాస్ కబాడీ అప్పారావు దాడికి పాల్పడినట్లు శ్రీను తెలిపారు. దాడిలో విలేకరి నుంచి ఫోనును దౌర్జన్యంగా లాక్కొని విలువైన సమాచారాన్ని డిలీట్ చేయడంతో పాటు పిడి గుద్దులు గుద్ది, కళ్లద్దాలను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

దాడిలో గాయపడిన విశాలాంధ్ర విలేఖరికి పలు జర్నలిస్టు సంఘాలు సంఘీభావం తెలిపాయి. అలాగే దాడి విషయంపై జిల్లా ఎస్పీ, డిఎస్పీలకు ఫిర్యాదు చేశారు.

బాధితులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జర్నలిస్టు సిఐ ని కొరారు.

# వర్జిన్ కోకోనట్ ఆయిల్తో చిన్నారులకు అత్యుత్తమ పోషణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నారులకు అత్యుత్తమ పోషణను పారాచూట్ అడ్వాన్స్‌డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ అందించనుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా ఉన్న పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఇప్పుడు బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏళ్ల తరబడి మహిళలకు నమ్మకమైనదిగా ఉన్న పారాచూట్ ఇప్పుడు శిశువుల సంరక్షణను కూడా అందిస్తోందన్నారు. నవజాత శిశువులకు సురక్షితమైనదిగా పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులు ఆరు రకాలుగా.. అవి మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపూ, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఉన్నాయన్నారు. ఇవి శిశువుల సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి రూపొందించామని తెలిపారు. అన్ని




ఉత్పత్తులు వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ గుణాలతో సమృద్ధిగా ఉంటాయన్నారు. వీటిలో కొన్ని పోషకాలు సహజ మూలాలు తల్లి పాలలో కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బ్రాండ్ (పారాచూట్ అడ్వాన్స్‌డ్) స్వచ్ఛతను కలిగి ఉంటుందన్నారు.

పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ మసాజ్ ఆయిల్ శిశువుల ప్రత్యేకమైన ఎదుగుదల, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ఈ ఉత్పత్తితో రోజువారీ మసాజ్ చక్కని బరువు, ఎత్తు, బలమైన ఎముకలు, కండరాలు పెరగటం వంటి మూడు ముఖ్య సూచికలకు అండగా ఉంటుందన్నారు. వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ సుసంపన్నమైన స్పర్శ, కొబ్బరి పాలు, లేత కొబ్బరి నీరు వంటి ఇతర సహజ పదార్థాల గుణాలతో, పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ శ్రేణి సున్నితమైన సమతుల్యతను కలిగి ఉంటుందన్నారు. ఇది మీ శిశువు సంపూర్ణ పెరుగుదల, అభివృద్ధికి భరోసా ఇస్తుందన్నారు. ప్రతీ ఉత్పత్తి డాక్టర్ సర్టిఫికెట్ పొంది శిశువులకు సురక్షితమైనదిగా ఉందన్నారు. ప్రారంభం నుంచి మీ శిశువు అవసరాలకు అనుగుణంగా సున్నితంగా రూపొందించబడిందని తెలిపారు.

# సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** వైయస్ జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని ఉపమాక శివారు మనబాలవాని పాలెం గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయా అమ్మా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలకు విశాఖపట్నం వెళ్లాలని సూచించారు. మన జగనన్న ప్రవేశపెట్టిన పథకాలన్నీ పేద, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటాయని మీరు ఈ సంక్షేమ పథకాలన్నీ ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని వారు అన్నారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే వారి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. స్థలాలు, ఇల్లు కోసం అభ్యర్థించిన వారి వివరాలు నమోదు చేసుకుని ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసి వారందరికీ ఇల్లు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కాలనీలు అన్ని సదుపాయాలతో అందంగా తయారవుతున్నాయని కాలనీలో అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం విద్య వైద్య తాగునీటి రంగాలకు విశేష ప్రాధాన్యం ఇస్తుందని జలజీవన్ మిషన్ కింద 200 కోట్ల రూపాయలు ఖర్చుతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసే కార్యక్రమం చురుగ్గా జరుగుతోందని ఆయన అన్నారు. మళ్ళీ అధికారులకు రావడం కోసం చంద్రబాబు నాయుడు బూటకపు హామీలను ప్రకటిస్తున్నారని వాటిని అమలు చేసే చిత్తశుద్ధి ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఓటు అడిగే సత్తా తమ పార్టీకే ఉందన్నారు. మరల జగనన్నకే ఓటు వేసి ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి జెడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ నానాజీ, ఎంపిటీసీ దేవుళ్ళు, వైసిపి సీనియర్ నాయకులు ఎం తాతారావు, వై తాతబాబు, గంగరాజు, బొడ్డపు రాజు తదితరులు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ లోకసభ స్పీకర్ బలరామ్ జక్కర్ జయంతి (ఆగస్ట్ 23)



బలరాం జక్కర్ భారతదేశ రాజకీయ నాయకులు, పార్లమెంటు సభ్యులు, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా సేవలనందించారు.

జక్కర్ పంజాబ్ రాష్ట్రం లోని ఫజిల్కా జిల్లాలో పంకోసి గ్రామంలో ఆగష్టు 23, 1923న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు పటోదేవి జక్కర్, చౌదరి రాజారాం జక్కర్. ఆయన కుమారుడూ సజ్జన్ కుమార్ జక్కర్ పంజాబ్ రాష్ట్ర మాజీ మంత్రిగానూ, చిన్న కుమారుడు సునీల్ జక్కర్ మార్చి 2012న పంజాబ్‌కు ప్రతిపక్ష నాయకునిగా ఉన్నారు. ఆయన ప్రాథమిక విద్యను గ్రామోథన్ విద్యాపీఠ్ సంగరియాలో స్వామి కేశవానంద జీ వద్ద నేర్చుకున్నారు. ఆయన కేశవానంద జీకు ప్రియమైన శిష్యునిగా ఉండేవారు. ఆయన సంస్కృత భాషలో డిగ్రీని లాహెూర్‌లోని ఫార్మ క్రిస్టియన్ కళాశాలలో 1945లో చేసారు. ఆయన అంగ్లం, పంజాబీ, ఉర్దూ, సంస్కృతం, హిందీ భాషలలో ప్రావీణ్యత సంపాదించారు.

ఈయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1972లో తొలిసారిగా పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1977లో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 1980లో ఫిరోజ్ పూర్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది స్పీకర్ పదవిని అలంకరించారు. 1884లో రెండోసారీ ఎంపీగా గెలిచారు. ఏడు, ఎనిమిదవ లోక్ సభకు స్పీకర్‌గా వ్యవహరించిన జక్కర్ అన్నేళ్లు ఆ పదవిలో కొనసాగిన తొలివ్యక్తి. ఆయన 1980 నుండి 1989 వరకు స్పీకర్ గా తన సేవలను అందించారు. ఆయన పార్లమెంటు గ్రంథాలయం, అధ్యయనం, డాక్యుమెంటేషన్, సమాచార సేవలను పార్లమెంటు సభ్యుల జ్ఞానాన్ని పెంపొందించుట కోసం ప్రవేశ పెట్టారు. ఆయన పార్లమెంటు మ్యూజియాన్ని కూడా స్థాపించారు. ఆయన కామన్‌వెల్త్ పార్లమెంటేరియన్ ఎక్జిక్యూటివ్ ఫోరంనకు ఆసియా నుండి మొదటి చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు. ఆయన పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో 1991 లో వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ఆయన 2004 జూన్ 30 నుండి 2009 మే 30 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గా ఉన్నారు.

ఆయన భారత కృషక్ సమాజ్ కు జీవితకాల అధ్యక్షునిగా ఉన్నారు. ఆయన జలియన్‌వాలా మెమోరియల్ ట్రస్టు మేనేజిమెంటు కమిటీకు అధ్యక్షునిగా ఉన్నారు. ఆయన "పీపుల్, పార్లమెంటు, అడ్మినిస్ట్రేషన్" అనే పుస్తకాన్ని రచించారు. ఆయన వ్యవసాయోత్పత్తి పెంచుటకు శాస్త్రీయ విధానాలను పరిచయం చేసారు. భారత రాష్ట్రపతి ఆయనను "ఉద్యాన్ పండిట్" అవార్డును 1975 లో హార్టీకల్చర్ కు చేసిన సేవలకు గానూ యిచ్చారు. హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హిసార్, గురుకుల్ కాంగ్రి విశ్వవిద్యాలయం, హరిద్వార్‌లు అయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్, "విద్యా మార్తాండ" అనే గౌరవ డిగ్రీలను ప్రదానం చేసాయి. వీరు ఫిబ్రవరి 3, 2016న మరణించారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## ప్రియుడిని మరువలేక తరలిరాని లోకాలకు ప్రియురాలు



యానాం: ప్రేమించిన యువకుడు గంజాయికి బానిసై క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవడంతో మనస్తాపానికి గురైన యువతి తనువు చాలించారు. ఈ ఘటనతో యానాంలో విషాదం నెలకొంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. యానాంలోని యూకేవీనగర్‌కి చెందిన మీసాల మౌనిక(22)కు ఓ అక్క, చెల్లి ఉన్నారు. వీరి తల్లిదండ్రులు పదేళ్ల క్రితం చనిపోయారు. మౌనిక తాళ్లరేవు మండలం చొల్లంగిలోని రాయల్ కాలేజీలో నర్సింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఈమె అక్క, చెల్లెలు వివాహాలై అత్తవారిళ్లలో ఉంటున్నారు. మౌనిక ప్రస్తుతం మేనమామ త్రిమూర్తులు సంరక్షణలో ఉంటోంది.

రెండేళ్లుగా కురసాంపేటకు చెందిన నిమ్మకాయల చిన్నాతో ప్రేమలోఉంది. గంజాయికి బానిసైన చిన్నా రెండు నెలల క్రితం రూ.500 అడిగితే.. తన సోదరుడు డబ్బులివ్వలేదనే కోపంతో ఒంటికి నిప్పంటించుకుని తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడలోని ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. అప్పట్నుంచి మౌనిక కళాశాలకు వెళ్లడం మానేసింది. చిన్నాకు సంబంధించిన దుస్తులు, వస్తువులను గదిలో పెట్టుకుని ఫొటోలు గోడలకు అతికించి చూసుకుంటూ.. మానసిక కుంగుబాటుతో ఉంటోంది. సోమవారం ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ప్రాణం తీసుకుంది. మేనమామ త్రిమూర్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా యువతి మృతదేహానికి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఘటనపై ఎస్సై నూకరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తుల లగేజీ విధానంలో తితిదే కొత్త మార్పులు



తిరుమల: శ్రీవారి భక్తుల సౌలభ్యం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) లగేజీ విధానంలో అధునాతన మార్పులు తీసుకొని వచ్చింది. లగేజీ కేంద్రాల్లో ఇబ్బందులను అధిగమించేందుకు తితిదే సెక్యూరిటీ, దాతల సహకారంతో కొత్త సాఫ్ట్‌వేర్‌ను తీర్చిదిద్దింది. లగేజీ సెంటర్‌కు బాలాజీ బ్యాగేజ్ సెంటర్‌గా నామకరణం చేసింది. ఈ సందర్భంగా ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ..

కాలిబాటలో వచ్చే భక్తుల లగేజీని తిరుపతిలో తీసుకొని తిరుమలలో మ్యానువల్‌గా ఇచ్చే విధానం ఉండేదన్నారు. కొవిడ్‌కు ముందు కొంతకాలం లగేజీ సెంటర్‌ను కాంట్రాక్టుకు ఇచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో భక్తులకు సేవలు అందించేందుకు కొత్త సాఫ్ట్‌వేర్‌ను దాతల సహకారంతో విజిలెన్స్ అధికారులు తయారు చేశారన్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, 300 ప్రత్యేక దర్శనం, శ్రీవారి మెట్లు, అలిపిరి మెట్ల మార్గంలో ఈ ఉచిత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. లగేజీ కేంద్రాల్లో టికెట్ స్కాన్ చేయగానే భక్తుల లగేజీ ఎక్కడ ఉందో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఈ మేరకు బాలాజీ బ్యాగేజ్ సెంటర్ల ద్వారా లగేజీని అందజేస్తామని ఈవో వెల్లడించారు.

## బీవీకే విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగి ఆర్థిక సాయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని విశాలాక్షి నగర్ భారతీయ విద్యా కేంద్రం(బీవీకే) లో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థినులకు జల వనరుల శాఖ రిటైర్ ఉద్యోగి జీజీ చారి పదివేల రూపాయల నగదు సాయాన్ని అందించారు. పాఠశాలలో మంగళవారం ఉదయం కరస్పాండెంట్ ఆర్.నర్సింగరావు నాయుడు, ప్రిన్సిపాల్ మాధురి సమక్షంలో ఇద్దరు విద్యార్థినిలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. దాతకు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సీపట్నం నూతన తహాశీల్దార్‌గా రవికుమార్



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండల నూతన తహాశీల్దార్‌గా బి.రవికుమార్ మంగళవారం బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రస్తుతం మండలంలో జరుగుతున్న జగనన్న రీ సర్వే పనులు వేగవంతం కావాలని సూచించారు. రెవెన్యూపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిటి అన్నాజీరావు పాల్గొన్నారు.

## కొగంట గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం



రావికమతం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వర హాలు అన్నారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబి రంలో సుమారు 60 మంది రోగులకు రావికమతం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ గతంలో గ్రామాలలో ఇటువంటి వైద్య సదుపాయం ఉండేది కావని , ప్రజలు ప్రతి చిన్న విషయానికి ఆర్ఎంపీ, ప్రైవేటు డాక్టర్లను, షాపుల్లో దొరికే మందులతో కాలయాపన చేసుకునే వారన్నారు. గ్రామాలలో ప్రజలకు వైద్యం అందుబాటులో లేకపోవడంతో అనేకమంది పలు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు మరి కొంతమంది మరణించే పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాలలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామానికి నెలకి రెండు రకాలు 104 వాహనంతో పాటు ఒక క్వాలిఫైడ్ డాక్టరు, ఒక స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, తోపాటు సిబ్బంది పలువురు గ్రామానికి చేరుకొని గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులందరకు మేలు జరిగే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుం దన్నారు. అంతే కాకుండా గ్రామంలో మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు సైతం వారి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి రోగులు యొక్కఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి కూడా వైద్యం అందించే చర్యలు చేపట్టడం ఎంతో ఆనందదాయకమని అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి మారుమూల గ్రామాలలో ఉన్న పేద ప్రజలందరికీ విద్యా ,వైద్యం తప్పనిసరిగా ఉచితంగా అందాలన్న ఆలోచనతో ఇటువంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో కుమారి, డేటా ఆపరేటర్ మహేష్ ,ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ రాము, నూకరత్నం ,పలువురు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లకి ఉచిత బీమా సదుపాయం



రావికమతం, (విశాఖ సమాచారమ్): నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్ లందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉచిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో చోడవరం బుచ్చయ్య పేట, రోలుగుంట, రావికమతం, మండలాలకు చెందిన 86 సచివాలయాలకు గాను 258 మంది సచివాలయ కన్వీనర్లు కు ఈ బీమా సౌకర్య కల్పించనున్నట్లు ఆయన తెలిపారు అలాగే రావి కమతం మండలంలో 22 గ్రామ సచివాలయాలకు గాను 66 మంది సచివాలయ కన్వీనర్లకు ఈ జీవిత భీమా వర్తిస్తుందన్నారు. ఈ భీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కన్వీనర్లు ఏ ఒక్కరైనా అనివార్య కారణాల వలన మరణించినచో ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఈ బీమా సౌకర్యం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా నియోజ కవర్గంలో గల నాలుగు మండలాల కన్వీనర్లకు కూడా ఈ బీమా సదుపాయం వర్తిస్తుందని అన్నారు.

## వారం రోజులుగా తీరప్రాంతాలకు కొట్టుకొస్తున్న భారీ ప్యాకెట్లు



ముంబయి: గత వారం రోజులుగా మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొస్తున్నాయి. ఆరు రోజుల్లో మొత్తం 7 తీర ప్రాంతాలకు డ్రగ్స్ పెద్ద మొత్తంలో కొట్టుకొచ్చాయి. గత ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హశీష్ అనే డ్రగ్స్‌ను కస్టమ్స్ విభాగం అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ వరకు కర్డే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుద్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ బీచుల నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ స్మగ్లింగ్ సరుకు విదేశీ నౌకల నుంచి పొరపాటున పడిపోవడం లేదా ఎవరైనా పడవేశారా అనే కోణంలో కస్టమ్స్ విభాగం అనుమానిస్తున్నారు.

దపోలీ కస్టమ్స్ విభాగానికి చెందిన అధికారులు ఆగస్టు 14న కరాడే బీచ్‌లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో 12 కిలోల బరువున్న 10 అనుమానాస్పద ప్యాకెట్లు బీచ్ ఒడ్డున కనుగొన్నారు. వీటిని ల్యాబొరేటరీలో పరీక్ష చేయగా హషీష్ అనే డ్రగ్స్‌గా అధికారులు గుర్తించారు. సరిగ్గా ఇదే విధంగా ఆగస్టు 15వ తేదీన కూడా కర్డే, లద్ఘర్ బీచ్‌ల మధ్యలో 35 కిలోల డ్రగ్స్ దొరికాయి. ఇక ఆ మరుసటి రోజు ఆగస్టు 16ర కెల్షి బీచ్‌లో 25 కిలోల డ్రగ్స్, కోల్‌తారే బీచ్‌లో13 కిలోల హశీష్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఆగస్ట్ 17న మురుద్ తీర ప్రాంతంలో 14 కిలోలకుపైగా డ్రగ్స్ దొరికాయి. ఇక బురోండి-దభోల్ క్రీక్ బీచ్‌ల మధ్యలో ఉన్న తీర ప్రాంతంలో 101 కిలోలు డ్రగ్స్, బోరియా బీచ్ నుంచి 22 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇలా గత సోమవారం నుంచి శనివారం వరకు వరుసగా ఆరు రోజులపాటు ఏడు బీచ్‌లలో లభించిన ఏకంగా 250 కిలోలకు పైగా హశీష్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. తీర ప్రాంతాల్లో ఇంకా సర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందనిని డాపోలి కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ కుడాల్కర్ మీడియాకు తెలిపారు. తీర ప్రాంతాల వెంబడి నివసించే ప్రజలు డ్రగ్స్‌తో కూడిన అనుమానిత బ్యాగులు ఏవైనా కనుగొంటే వెంటనే తమను సంప్రదించాలని కుడాల్కర్ విజ్ఞప్తి చేశారు. తీరప్రాంతం వెంబడి కొట్టుకొచ్చే ఇలాంటి మాదక ద్రవ్యాలను ఎవరైనా స్వాధీనం చేసుకున్నట్లు తేలితే వారిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద కఠిన శిక్ష విధిస్తామని ఆయన తెలిపారు.

## నాలుగు కాళ్లతో జన్మించిన బాలిక

### ఆరోగ్యంగా ఉన్న చిన్నారి



మధ్యప్రదేశ్‌లోని విదిషలో ఓ ఆశ్చర్యకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఓ మహిళ నాలుగు కాళ్లతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బాలిక ఆరోగ్యంగా ఉంది. అయితే వైద్యులు మెరుగైన చికిత్స కోసం బాలికను భోపాల్‌కు రెఫర్ చేశారు. బాలిక కుటుంబం కుర్వాయి తహసీల్‌లోని జోనఖేడి గ్రామ నివాసి. తల్లి పేరు ధనుష్ బాయి, తండ్రి పేరు ఫూల్ సింగ్ ప్రజాపతి. మండి బమోరా ప్రభుత్వ ఆసుపత్రిలో ధనుష్ బాయి ఈ పాపకు జన్మనిచ్చినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో హల్ చల్ చేయడంతో చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ రాజేష్ చెప్పిన ప్రకారం ఈ రకమైన కేసును వైద్య భాషలో 'ఇషియోపాగస్' అంటారు. వేలాది మందిలో ఒకరు మాత్రమే ఇలా పుడతారని.. శిశువులో అదనపు అవయవాలు ఈ విధంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

**ఇప్పటికే ముగ్గురు కుమార్తెలకు తల్లిదండ్రులు**

బాలిక తండ్రి ఫూల్ సింగ్ ప్రజాపతి తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని.. పెద్దమ్మాయి దిశాఖ 3వ తరగతి చదువుతుందని.. ఇద్దరు కవల పిల్లలు రెండేళ్ళని చెప్పారు. కూలీగా పనిచేస్తున్నాడు. ఇతనికి రేషన్ కార్డు కానీ ఆయుష్మాన్ కార్డు కానీ లేవు. కుటుంబాన్ని పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుకనే అప్పుడే పుట్టిన తమ కుమార్తెను చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అంతేకాదు బాలిక చికిత్స కోసం ప్రభుత్వం సహాయం చేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై సీఈవో శివరాజ్ సింగ్ అహిర్వార్ స్పందిస్తూ.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను బాలిక కుటుంబానికి పూర్తి స్థాయిలో అందజేసేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. పంచాయతీలోని ఉపాధి సహాయం కోసం రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పంచాయితీ అతనికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు.

## సర్పంచ్ కుమారుడుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయితీ సర్పంచ్ కుమారుడు వీరంగం. కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ విశాలాంధ్రవిలేకరిపై మరణాయుధాలుతో దాడి చేసిన వైనం పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విలేఖరి పై దాడి చేయడం దుర్మార్గం అన్నారు.

మంగళవారం స్థానిక విలేకరులతో గని శెట్టి మాట్లాడుతూ సర్పంచ్ కుమారుడు చేసిన భూ కుంభ కోణాలు, అన్యాయాలు, అక్రమాణాలను వార్త రూపంలో రాసినందుకు దారి కాసి చంపేందుకు ప్రయత్నించిన సర్పంచ్ కుమారుడు పల్లా అప్పారావు అలియాస్ కబాడీ అప్పారావు. పై చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర విలేకరి పిర్యాదు మేరకు పరవాడ పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ కుమారుడు అప్పారావు తో పాటు మరో 8 మంది వైకాపా కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.

## విద్యుత్ కనెక్షన్‌కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యుత్ వినియోగ దారులు విధిగా తమ విద్యుత్ కనెక్షన్‌కు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని నర్సీపట్నం విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ నెంబరు జెరాక్స్ కాపీని విద్యుత్ సిబ్బందికి ఇచ్చి సహకరించాలన్నారు. పూర్వీకులు పేరు మీద విద్యుత్ సర్వీసు ఉన్నట్లు అయితే ప్రస్తుతం ఉన్న వారసులు, తమ వారసత్వానికి సంబంధించిన ఆధారాలతో సమీపంలోని విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఎలాంటి సందేహాలున్నా 1921కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చునన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు విద్యుత్ సంస్థ ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఈస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించే వెసులబటు కల్పించామన్నారు.

## పాడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం : నారా బ్రాహ్మణి



అన్నమయ్య జిల్లా: పాడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నట్టు కోటకోట హెరిటేజ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి వెల్లడించారు.

అన్నమయ్య జిల్లా కొత్తకోట మండలం శంకర్ పూర్ హెరిటేజ్ డెయిరీలో పాడి రైతుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మిణీ! రైతులకు సరసమైన ధరలకు సమతుల్య పశుగ్రాసం మరియు ఆహార పదార్థాలను అందించడంతో పాటు కృత్రిమ గర్భధారణ సహాయంతో జాతిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని బ్రాహ్మణులు చెప్పారు! దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డెయిరీ కంపెనీల్లో హెరిటేజ్ ఒకటి! 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.3327.40 కోట్ల టర్నోవర్ సాధించామని చెప్పారు! ఈ సందర్భంగా ఓ బ్రాహ్మణుడు స్వయంగా మహిళా బృందానికి రూ.29 లక్షల మేఘా చెక్కును అందజేశారు! డెయిరీలో 25000 లీటర్ల పాలు ఏర్పాటు! అతనికి కొత్తపేట, బెంగళూరు రోడ్ మరియు సంతబజారు వీధిలో 20,000 లీటర్ల పెరుగు ఉత్పత్తి కేంద్రం ఉంది. పాల ఉత్పత్తి విక్రయ కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పలువురు హెరిటేజ్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కే. అనంతలక్ష్మి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని అనకాపల్లి నర్సీపట్నం డివిజన్లలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టుల లో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు ఈనెల 14వ తేదీ నాటికి ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కే.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కమ్యూనల్ రోస్టర్ అనుసరించి ఐసిడిఎస్ ప్రాజెక్టును ఒక యూనిట్ గా పరిగణించి సంబంధిత కేటగిరీ అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఒక ప్రాజెక్టు యూనిట్ గా రిజర్వేషన్ నిర్ధారించబడిందని సదరు ప్రాజెక్టు పరిధిలో గల పోస్టులకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టులు ఎలమంచిలి పరిధిలో 1, గొలుగొండలో 2, ఆయా పోస్టులు ఎలమంచిలిలో 9 సబ్బవరం, గొలుగొండ రావికమతం లలో 5 చొప్పున, అనకాపల్లి నక్కపల్లి లలో 3 చొప్పున, వీ.మాడుగులలో 2 పోస్టులకు దరఖాస్తులు కోరుకున్నట్లు చెప్పారు. తేదీ 1-7-2023 నాటికి 21 సం.లు నిండి 35 సం.లు లోపు ఉండాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత, వితంతువులకు అనాథలకు వికలాంగులకు వెయిటేజ్ మార్కులు కలపబడతాయని తెలిపారు. అభ్యర్థులు స్థానిక గ్రామ నివాసులై వివాహిత స్త్రీ అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతపరిచి దరఖాస్తులను ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదీ సాయంత్రం 5 గం.ల లోపు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వారి కార్యాలయానికి పంపించవలసి ఉంటుందన్నారు. అర్హత పొందిన వారు కాల్ లెటర్ నందు పొందుపరిచిన తేదీనాడు నిర్దేశిత ప్రదేశంలో ఎంపిక కమిటీ మౌఖిక పరీక్షకు హాజరవలసి ఉంటుందన్నారు. వివరాలకు వారి పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించ వచ్చున్నారు.

# మానసిక ఆరోగ్యంతో శారీరక ఆరోగ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానసిక ఆరోగ్యం కలిగి ఉండటం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఏయూ సైకాలజీ విభాగంలో నిర్వహించిన 'అడ్వాన్సెస్ ఇన్ కాగ్నెటివ్ సైన్సెస్ బెటర్ ఫ్యూచర్ ఫర్ ఏజింగ్ అండ్ న్యూరో డైవర్స్ పీపుల్ ' అంశంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ సంబంధాలలో మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. సంతోషంగా జీవించ డం అలవాటు చేసుకోవాల న్నారు. విదేశాలలో వృద్ధులు సైతం ఎవరిపైనా ఆధారపడకుండా స్వంతంగా పనిచేయడం స్ఫూర్తిని కలిగిస్తుం దన్నారు. సమవయస్కుల నుంచి వస్తున్న ఒత్తిడి యువతలో ఆత్మహత్య లను ప్రేరేపిస్తోందన్నారు. సహనంతో సమాధానం ఇవ్వడం అలవరచుకోవాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో సైకాలజీ కౌన్సెలర్‌లను కలిగి ఉండాలన్నారు. బాల్యం, పెరిగిన విధానం, విలువల వ్యవస్థ, సామర్థ్యాలు, జ్ఞాపకశక్తి, సాఫ్ట్‌స్కిల్స్ వంటివి వ్యక్తి ప్రగతిని ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు. మానవ ప్రవర్తనను తెలుసుకోవడం ఎంతో సంక్లిష్టమైన అంశమన్నారు.

కెనడాలోని ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఈఓ డాక్టర్ వినయ్ సింఘ్ మాట్లాడుతూ మానవ మస్తిష్కంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. సంయుక్తంగా పరిశోధనలు జరపాలని ఆహ్వానించారు. వయోభారాన్ని తగ్గించడం సాధ్యపడుతుందన్నారు.

మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.వి రామి రెడ్డి మాట్లాడుతూ నిత్యం తమ ఆసుపత్రికి పదుల సంఖ్యలో చిన్నారులు వివిధ మానసిక సమస్యలతో రావడం జరుగుతోందన్నారు. వీరికి అవసరమైన చికిత్సలను అందిస్తున్న విధానం వివరించారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ సమస్యలకు మూలాలను అన్వేషించడం ఎంతో అవసరమన్నారు. అధునాతన పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడానికి ఇటువంటి సదస్సులు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో వృద్ధులు 14 శాతం ఉన్నారని, 2030 నాటికి వీరి జనాభా 30 శాతానికి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం భారతీయుల జీవన కాలం 67సంవత్సరాలు మాత్రమేనని, ఇది మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ పొందిన సైకాలజీ నిపుణుల అవసరం భవిష్యత్తులో మరింత పెరుగుతుందన్నారు. కార్య క్రమంలో డాక్టర్ రాధాకృష్ణ తదితరులు ప్రసంగించారు.అనంతరం అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు, పరిశోధకులు, సైకాలజీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ స్థలంలో అక్రమ నిర్మాణం ఆపండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రమైన అనకాపల్లి పూల్ బాగ్ రోడ్డులో ఆర్టీసీ బస్ డిపో స్థలంలో వాణిజ్య భవన నిర్మాణాలకు యల్లయ్య పంట కాలువను రోడ్డుగా చూపిస్తూ అనుమతులు పొందడం పై వ్యవసాయదార్ల సంఘం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. యల్లయ్య కాలువను మూసివేసి రెండువేల ఎకరాల పంట పొలాలను నాశనం చేసి ఇచ్చిన అనుమతులు వ్యాపార భవనాలను నిర్మించేందుకు జీవీయంసీ వారు పైవిషయాలను తెలిపి చర్యలు తీసుకోవాలని కలెక్టరు గారికి వివరించారు. పంట కాలువ స్థలం కలుపుకుని 24 మీటర్ల రోడ్డు ఉన్నదని ప్లానులో మోసపూరితంగా చూపించి లీజుదారులు అనుమతులు పొందారు.

30 అడుగుల యల్లయ్య కాలువ ద్వారా శారదానది నీరు రైతుల అవసరాలకు, భూగర్భ జలాలు పెంపొందించేందుకు చూపించాలని చెప్పారు. జీవీయంసీ వారు మాస్టర్ ప్లాన్ నిబంధనలను పాటించకుండా ఆమోదించడం, ఏపీఎస్ఆర్టీసీ వారు ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం ప్రజాప్రయోజనాలను తాకట్టు పెట్టడమే. మోసపూరితమైన ప్లానును పరిశీలించకుండా జీవీఎంసీ వారు ప్లాను మంజూరుచేయడం దురదృష్టకరం. లీజుకు తీసుకున్న కంపెనీ చేసిన మోసాన్ని గమనించకుండా విఫలమై రైతులకు కలిగే నష్టాలు గుర్తించలేదు.. శారదానది నుంచి యల్లయ్య కాలువ ద్వారా నీటిని అనకాపల్లి, తోటాడ, సిరసపల్లి, గవర్ల అనకాపల్లి, వాద్రాపల్లి, మూలపేట, మునగపాక గ్రామాల యొక్క సుమారు 2వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించే యల్లయ్య కాలువను అధికారులు గమనించకపోవడం రైతులకు అన్యాయం చేసినట్లు తెలుస్తోంది. కోట్లాది రూపాయల విలువచేసే పంట కాలువలోని స్థలాలను కాపాడుకోవడంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారు. సాగునీరు పారడంలో కలిగే అవరోధాలు, ఇబ్బందులకు జీవీఎంసీ వారు స్వీయ బాధ్యత వహించాలి. ఈ ఏడాది మార్చిలో జీవీఎంసీ వాణిజ్య భవనాలకు అనుమతులు ఇవ్వగా, అందుకు రెండు నెలల ముందే నిర్మాణాన్ని అనుమతులు లేకుండా ప్రారంభించారు. అంతపెద్ద అక్రమ నిర్మాణాన్ని ఆపడంలో కూడ జీవీఎంసీ విఫలం అవ్వడం దురదృష్టకరం అన్నారు.

# నేడు మీడియా అకాడమీ చైర్మన్ పర్యటన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈ నెల 23వ తేదీన జిల్లాలో పర్యటిస్తారు. 23వ తేదీ బుధవారం ఉదయం విశాఖపట్నం లో బయలుదేరి 10.30 గంటలకు పాడేరు చేరుకుంటారు. పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో అవర్ స్టేట్ అవర్ లీడర్ మేధావుల సంఘం ఏర్పాటు చేసిన "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్" అనే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 02.00 గంటలకు కాఫీ అతిధి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారు. 24వ తేదీ (గురువారం) ఉదయం 09.00 గంటలకు పాడేరు నుండి బయలుదేరి బొర్రా గుహలు సందర్శిస్తారు. ఒంటి గంటకు అరకు చేరుకొని భోజనానంతరం మధ్యాహ్నం 02.30 గంటలకు అనంతగిరి చేరుకుని రాత్రి బస చేస్తారు. 25 వ తేదీ (శుక్రవారం) ఉదయం 08.00 గంటలకు అనంతగిరిలో బయలుదేరి రాజమహేంద్రవరం చేరుకుంటారు.

# పోలీసులు పాత్రికేయులు మైత్రి భావంతో మెలగాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలీసులు పాత్రికేయులు స్నేహపూర్వక సంబంధాలతో కొనసాగాలని అనకాపల్లి డి.ఎస్.పి వి. సుబ్బరాజు అన్నారు. మంగళవారం స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్బరాజు మాట్లాడుతూ పోలీసులు ,పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతాయుతంగా పనిచేసే ఉద్యోగాలు అన్నారు. అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రంగా జరుగుతున్న గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పాత్రికేయులు కూడా తమ వంతు సహకారం అందజేయాలన్నారు. సమాజంలో ఉన్న మంచి చెడులను విలేకరులు స్పష్టంగా చూడగలరన్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు అమలు చేస్తున్న విధానాలను పత్రికాముఖంగా ప్రజలకు చేరవేయాలన్నారు. చెడును విమర్శిస్తూ మంచిని పొగుడుతూ ప్రజలకు పత్రికాముఖంగా మార్గదర్శకంగా నిలవాలన్నారు. డిపిఆర్ఓ డి.సాయిబాబా మాట్లాడుతూ అనకాపల్లి జివిఎంసి లో విలీనం అయిన తర్వాత కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు వల్ల విలేకరులకు అక్రిడేషన్లు అమలు విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. త్వరలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ప్రభుత్వం తమ శాఖ ద్వారా విలేకరులకు అందిస్తున్న సౌకర్యాలను గూర్చి వివరించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఏపీయూడబ్ల్యూజే సమాచార శాఖతో కలిసి పాత్రికేయుల అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్. బి.ఎల్. స్వామి మాట్లాడుతూ పాత్రికేయులు అందరూ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలన్నారు. భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు విషయంపై క్లబ్బు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటకోటజోగి నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపి ఈ .ఎం. జే.ఏ) రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ ,ఏపీ ఇ. ఏం. జే. ఏ జిల్లా అధ్యక్షుడు జగదీష్, ఐ.జే.యూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామకోటి,జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల భాస్కర్ రావు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ళ వెంకట అప్పారావు,సీనియర్ జర్నలిస్టులు ఆడారి దేవకి,మద్దాల కృష్ణారావు, వీడివి కొండలరావు, కాండ్రేగుల వెంకటరమణ, మల్ల అంజిబాబు, సాయి పోతన, వెంకట అప్పారావు, రామచంద్రరావు మోహన్ బాబు అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నుండి తిరుపతికి పాదయాత్ర కరపత్రాలను మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు ఆవిష్కరించారు. స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న డివిఆర్ కార్యాలయంల ఈ కార్యక్రమం జరిగింది. . ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుపతి పాదయాత్ర సంకల్పించిన టుడే ఫోకస్ ఎడిటర్ పాదయాత్ర కన్వీనర్ మోహన్ ను మాజీ మంత్రి దాడి అభినందించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ దసరా మహోత్సవాలు అనంతరం ఈ పాదయాత్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనందుకు ఆసక్తిగలవారు తమ బృందంతో తిరుపతి పాదయాత్రలో పాల్గొనవచ్చు అని మోహన్ అన్నారు. కార్యక్రమంలో , భీశెట్టి నాగేంద్ర. యల్లపు వెంకట రమణాజీ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగం , విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం విస్తృత ప్రచారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిపిఎం జిల్లా ప్లీనం సమావేశం ఈ రోజు అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవన్‌లో జరిగింది. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి పతాకావిష్కరణ చేశారు. అనంతరం డి.వెంకన్న అధ్యక్షతన సభలో జిల్లా కార్యదర్శి కె.లోకనాధం మాట్లాడుతూ ఈ నెల 30 నుండి సెప్టెంబర్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగంకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా అగస్టు 28 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పార్టీ శాఖలకు పిలుపునిచ్చారు.

కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నులు భారాన్ని మోపుతుందని, రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేదిలేదని బెదిరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంతో అమలు చేస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా, దేశవ్యాపితంగా ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అధిక ధరలను అదుపు చేయాలని, సరసమైన ధరలకు నిత్యావసరాలు అందించాలని, కరెంట్ చార్జీలు తగ్గించాలని సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆగస్టు 28 నుండి జరుగు కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాము లు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, బి.ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 16వినతులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదు అయిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 16 మంది.. వివిధ సంక్షేమ పథకాల లబ్ధి, విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టరుకు నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నమన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 16 మంది వ్యక్తుల సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. అధికారులు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పరిష్కారించాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే బీసీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆళ్ల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జ్యోతిరావు పూలే బీసీ అసోసియేషన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా ఆళ్ల. నాగేశ్వరరావుని నియమిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ బీసీ అసోసియేషన్ రాష్ట్ర ఇంచార్జ్. ఆడారి కుమారస్వామి ప్రకటించారు. తక్షణమే నియామకం అమల్లోకి వస్తుందని బీసీ హక్కులపై బీసీ సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన సూచించారు. ఆళ్ల నాగేశ్వరరావు నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు పండూరి గణేష్ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి సోమశేఖర్ పట్నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొమ్మోజు రమేష్, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేడ అప్పారావు, బొడ్డేడ శివ, విల్లూరి శివసూరి, పోలమర శెట్టి మురళీ, దాడి నారాయణ రావు, కేయం.నాయుడు, వేగి త్రినాథ్, బొడ్డేడ ఈశ్వర్, పెంటకోట వరప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# 20లీటర్లు నాటు సారా పట్టివేత ఒకరికి అరెస్ట్



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం 20లీటర్లు నాటు సారా స్వాదినం చేసుకున్నారు . వివరాలు లోకి వెళితే కొట్నా బిల్లీ పంచాయతీ గధబపాలెం గ్రామం కీ చెందిన నందిల మహేష్ s/o లేట్ పోతురాజు వ్యక్తి నుండి 20 లీటర్లు నాటు సారా స్వాదినం చేసుకొని మహేష్ ని అరెస్ట్ చేసినట్టు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు తెలిపారు. నాటు సారా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని అయన తెలిపారు

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం నాడు యలమంచిలి ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరం నందు ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి మధ్యాహ్నం 3 గంటలకు మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని, మండలంలో వివిధ గ్రామాలలో గల సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు తెలియజేశారు.

# కెజిహెచ్ దిశ సెంటర్ ఉద్యోగులకు 10నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిప్యూటీ సిఎం బూడికి సిఐటియు వినతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దిశా వన్ స్టాప్ సెంటర్ (సఖి) స్టాఫ్‌కు బకాయి వున్న 10 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని డిప్యూటీ సిఎం శ్రీ బూడి ముత్యాలనాయుడు గారికి సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 11 సంవత్సరాల క్రితం వన్‌స్టాప్ సెంటర్ (సఖి)లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితమైవున్నారు. నాటి జీతాలే నేటికి ఇస్తున్నారు. ఇది కూడా ఎప్పుడు బడ్జెట్ వస్తే అప్పుడు ఇస్తున్నారు. గత సంవత్సరం నవంబరు నుండి ఇప్పటివరకు 10 నెలలు జీతాలు ఇవ్వలేదు. గత 2సంరాలుగా మాకు సక్రమంగా బడ్జెట్ విడుదల చేయలేదు. దిశా వన్ స్టాప్ సెంటర్ లో పనిచేస్తున్న 18మంది కోవిడ్-19 కరోన కష్ట కాలంలో విధులు నిర్వహించారు. కోవిడ్ కాలంలో కనీసం 3 నెలలకొకసారి కేంద్ర ప్రభుత్వం వారు బడ్జెట్‌ను విడుదల చేసేవారు. ఇప్పుడు ఆ నిధులు కూడా విడుదల చేయపోకపోవడం వలన వీరికి జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు కురుకుపోతున్నారు. విధులకు హాజరు కావడానికి రవాణాచార్జీలు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. వడ్డీలకు అప్పులు చేసుకొని ప్రతిరోజు విధులకు హాజరు అవుతున్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పెండింగ్‌లో వున్న 10నెలల జీతాలను వెంటనే ఇప్పించాలని ప్రతి నెల జీతాలు అందేటట్లు చేయాలని మరియు ఉద్యోగభద్రత కల్పించాలని కోరాము.

ఈ కార్యక్రమంలో సిఐటియు ఉధ్యాక్షురాలు పి.మణి, దిశ ఉద్యోగులు కె.కుసుమ, జె.ఎస్.కె, ఆర్.అరుణ, ఎస్.దేవి, జి. రాజేష్, డి.అప్పలరాజు, జి.కొండలరావు, ఎం.వెంకటరావు, టి. అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో బిజెపి కేంద్ర,రాష్ట్ర నాయకులకు స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం విచ్చేసిన మాజీ ముఖ్య మంత్రివర్యులు కిరణ్ కుమార్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్, సీ ఎం రమేష్,సృజన చౌదరి కి పుష్పగుచ్చం అందజేసి సాలువతో సత్కరించి విశాఖ విమానాశ్రయంలో సాదరణ స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రాజు, ఏపీ బీజేపీ ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు,రాష్ట్ర ట్రెజరర్ నాగేంద్ర,రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్,రాష్ట్ర బిజెపి సోషల్ మీడియా సెల్ కేశవకాంత్,మరియు తదితర విశాఖ బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి సాదరంగా స్వాగతం పలికారు.

# జివిఎంసి కార్మికుల బైక్ ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పిలుపులో భాగంగా 24న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, విశాఖపట్నం జి వి ఎం సి కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఉద్దేశించి యూనియన్ అధ్యక్షుడు టి నూకరాజు, ఉపాధ్యక్షులు శీర రమణ, మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అలోగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఇంజనీరింగ్ నీటిసరఫరా,కార్మికులకు స్కిల్డ్ సెమిస్కిల్డ్ జీతాలు, యు జి డి కార్మికులకు హెల్త్ అలవెన్సులు మిగిలిన కేటగిరీలకు, రిస్క్ అలవెన్సులు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్ లకు 18500 ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జె నాయుడు, ఈ ఆదినారాయణ, మాట్లాడుతూ, చలో విజయవాడ కార్యక్రమం తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకుంటే లేనియెడల కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరూ మరోసారి సమ్మె పొరాటానికి సిద్ధమవుతారన్నారు ,, ఈకార్యక్రమంలో, ఎం ఈశ్వరరావు, పి అప్పలరాజు శ్రావణ్, శ్రీను, మహేశ్వరి, పైడమ్మ, విజయ, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ అనంతరం ఆర్కేబీచ్ లో జలదీక్ష నిర్వహించారు.

# సుప్రీంకోర్టుకు ప్రశంసలు- ..!



దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టుకు అత్యవసర న్యాయం కోరి వచ్చే కక్షిదారులకు దాన్ని అందించడంలో జరుగుతున్న జాప్యాన్ని గమనించి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అత్యవసర కేసుల విచారణ విషయంలో పాటించాల్సిన నియమావళిని ఆయన విడుదల చేశారు. దీన్ని అనుసరించి తాజాగా దాఖలైన కొన్ని కేసుల్లో కక్షిదారులు ఎంతో ఊరట పొందారు. దీంతో సుప్రీంకోర్టు నిర్ణయంపై ప్రశంసలు వినిపిస్తున్నాయి.

తాజాగా తన అబార్షన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతూ అత్యాచారానికి గురైన ఓ బాధితురాలు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీంకోర్టు కూడా అంతే వేగంగా స్పందించింది. వెంటనే ఈ పిటిషన్ పై విచారణ జరిపి ఆమెకు ఉపశమనం ఇచ్చేలా కీలక తీర్పు ఇచ్చేసింది. ఇలాంటివే మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి. వీటిలో పిటిషనర్లకు తక్షణ ఉపశమనం ఇచ్చేలా ఉన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక ఓ కీలక కారణం ఉంది.

అత్యవసర కేసుల విచారణ కోసం భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ కొత్త మార్గదర్శకాలను రూపొందించారు. వీటిని తప్పనిసరిగా పాటించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు ఇచ్చారు. వీటిని అమలు చేయడం మొదలుపెట్టాక దాఖలైన పలు కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం దొరికింది. కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP) ప్రకారం అనూహ్యంగా అత్యవసర విషయాలను ఉదయం 10.30 గంటలలోపు కోర్టు ప్రస్తావన అధికారికి ఫ్లాగ్ చేయవచ్చని తెలిపారు.

భోజన విరామ సమయంలో లేదా అత్యవసరం అయితే అధికారి దానిని ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచవచ్చని మార్గదర్శకాలు చెబుతున్నాయి. అలాగే అటువంటి అభ్యర్థనలను ఇమెయిల్ ద్వారా పంపే సదుపాయాన్ని కూడా కల్పించింది. ఈ ఇ-మెయిల్‌లను ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నిశితంగా పరిశీలిస్తున్నారని కోర్టు వర్గాలు తెలిపాయి.సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టు అర్ధరాత్రి బెయిల్ మంజూరు చేయడం, నుహ్‌లో ఇటీవల జరిగిన మత ఘర్షణలపై అత్యవసర విచారణ ఈ మార్గదర్శకాల ప్రకారం తీసుకున్న నిర్ణయాలేనని సుప్రీంకోర్టు వర్గాలు తెలిపాయి.



































VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776